
# మనం

## కృష్ణా / గుంటూరు

ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు

బుధవారం | 5 | ఆగస్టు | 2026 | పేజీలు: 16







## అమ్మవారికి బంగారు హారం విరాళం



10 లో




## చిన్నారుల చిరునవ్వుకు...

# శ్రీదంత్ భరోసా

పి.మీరాహుస్సేన్ ఖాన్

లక్ష మంది విద్యార్థుల దంత ఆరోగ్యానికి మరో ముందడుగు

ఉచిత పరీక్షలు, వైద్య సేవలు అభినందనీయం

జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్

8 లో

-విజయవాడ, మనంబ్యూరో



10 లో

### మన బడి-మన భవిష్యత్తు పనులను

## వేగవంతంగా పూర్తి చేయాలి

ఏ దశలోనూ జాప్యం లేకుండా పనులు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ డీకే బాలాజి

## పనులను నాణ్యతతో పూర్తి చేయాలి

ఆయుష్ విభాగాలకు స్థల పరిశీలన చేసిన సి.సి.ఆర్.వై.ఎన్ బృందం

పలు సూచనలు చేసిన కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ



5 లో

# ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పలుచోట్ల పాల్గొన్న లంక లితీష్



మైలవరం, ఆగస్టు 04 మనం న్యూస్ః స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆదేశాలతో పట్టణం పలు చోట్ల నిర్వహించిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షుడు లంక లితీష్ పాల్గొని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ తాలూకా శేషగిరిరావు, మైనార్టీ సోదరులు షేక్ బాజీ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత సభ్యులు పాల్గొన్నారు.

# వెల్వడం గ్రామంలో ప్రత్యేక వాహన తనిఖీలు



**▸▸ హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్, సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కార్యక్రమం**

మైలవరం ఆగస్టు 04 మనం న్యూస్ : విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు, ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (రూరల్) వారి పర్యవేక్షణలో, ఇన్చార్జ్ ఏసీపీ, మార్గదర్శ కత్వంలో, స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు కొత్తూరు ఆధ్వర్యంలో, సబ్ ఇన్స్పెక్టర్ సుధాకర్ సిబ్బంది తో కలిసి వెల్వడం గ్రామ ప్రధాన రహదారిపై ప్రత్యేక వాహన తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 80 మంది ద్విచక్ర వాహన దారులను తనిఖీ చేసి, హెల్మెట్ ధరించడం, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్తోనే వాహనాలు నడపడం, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించడం వల్ల రోడ్డు ప్రమాదాలను గణనీయంగా నివారించ వచ్చని వాహన దారులకు అవగాహన కల్పించారు. తనిఖీలలో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న నలుగురు వ్యక్తులను గుర్తించి, మోటార్ వెహికల్స్ చట్టంలోని సంబంధిత నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. అనంతరం వెల్వడం గ్రామ ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి, రోడ్డు భద్రతతో పాటు ప్రస్తుతం సమాజంలో అధికంగా జరుగుతున్న సైబర్ నేరాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, ఈ-కామర్స్ మోసాలు, నకిలీ ఏపీకె ఫైల్స్, పార్ట్టైమ్ జాబ్ మోసాలు, ఫిషింగ్ లింకులు, లోన్ యాప్ మోసాలు, ఓటీపీ లు, బ్యాంకు ఖాతా వివరాలు మరియు వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించే సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలియని వ్యక్తులు లేదా గుర్తు తెలియని వాట్సాప్, టెలిగ్రామ్, ఎస్ఎంఎస్ లింకుల ద్వారా పంపించే ఏపీకె ఫైల్స్ను ఎట్టి పరిస్థితు ల్లోనూ మొబైల్ ఫోన్లో ఇన్స్టాల్ చేయరాదని, అటువంటి యాప్లు మొబైల్లోని వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగ్ వివరాలు, ఓటీపీ లు దుర్వినియోగం చేసే ప్రమాదం ఉందని వివరించారు. యాప్లను కేవలం గూగుల్ ప్లే స్టోర్ వంటి అధికారిక వేదికల నుంచే డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. అలాగే సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 సైబర్ హెల్ప్లైన్కు సమాచారం అందించడం లేదా సమీప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం ద్వారా నష్టాన్ని తగ్గించు కునే అవకాశం ఉంటుందని ప్రజలకు వివరించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులు మరియు డిజిటల్ భద్రతను పరిరక్షించడం పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్తోనే వాహనాలు నడపడం, ట్రాఫిక్ నిబంధనలను పాటించడంతో పాటు సైబర్ భద్రతా సూచనలను కూడా తప్పనిసరిగా అనుసరించి సురక్షిత సమాజ నిర్మాణాని కి సహకరించాలని పోలీసు వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.



# శిశువుకు తల్లిపాలతో సంపూర్ణ ఆరోగ్యం, వ్యాధి నిరోధక శక్తి

**జగ్గయ్యపేట వాగ్దేవి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ర్యాలీ**




జగ్గయ్యపేట ఆగస్టు 4 మనం న్యూస్ః శిశువుకు తల్లిపాలతో సంపూర్ణ ఆరోగ్యం వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ హరి ప్రసాద్ అన్నారు. ప్రపంచ తల్లిపాల దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని వాగ్దేవి కాలేజీ ఆఫ్ నర్సింగ్ ఆధ్వర్యంలో మంగళవారం తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డా. హరిప్రసాద్ , మెడికల్ ఆఫీసర్, సిహెచ్ సి జగ్గయ్యపేట జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పుట్టిన ప్రతి శిశువుకు మొదటి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వల్ల శిశువు ఆరోగ్యంగా ఎదుగుతాడని, వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారమని, ప్రతి తల్లి తప్పనిసరిగా బిడ్డకు తల్లిపాలు అందించాలని సూచించారు. ఈ ర్యాలీలో వాగ్దేవి కాలేజ్ ఆఫ్ నర్సింగ్, జగ్గయ్యపేట విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తల్లిపాల ప్రాముఖ్యత, గర్భిణీ సంరక్షణ, ప్రసవానంతర తల్లి-శిశు ఆరోగ్యం, తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలపై ఆకర్షణీయమైన ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వాగ్దేవి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ చైర్మన్ డా. బుస్సా సురేష్ పాల్గొని, సమాజంలో తల్లిపాలపై అవగాహన పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంచే ఇటువంటి కార్యక్రమాలను కళాశాల తరచూ నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది, అధ్యాపకులు, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం

**▸▸ మెగా డీఎస్సీ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలి**

**▸▸ జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు**

**▸▸ ఈ నెల 6 నుంచి 9 వరకు రిలే నిరాహార దీక్షలు**

**▸▸ 10న విద్యార్థి సంఘాలు, నిరుద్యోగులతో భారీ ర్యాలీ**

**▸▸ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కొరివి చైతన్య**

జగ్గయ్యపేట, ఆగస్టు 4 మనం న్యూస్ః ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరిస్తూ కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతను మోసం




చేస్తోందని జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు విమర్శించారు. అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, నిరుద్యోగ భృతి అందిస్తామని ప్రకటించిన సీఎం చంద్రబాబు నాయుడు ఇప్పుడు ఆ హామీలను పూర్తిగా విస్మరించారని అన్నారు. మంగళవారం జగ్గయ్యపేట పట్టణంలో వైఎస్సార్సీపీ విద్యార్థి, యువజన విభాగాల ఆధ్వర్యంలో మెగా డీఎస్సీ అక్రమాలపై టౌన్ హాల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు, జిల్లా యువజన విభాగ అధ్యక్షులు కొరివి చైతన్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ, మెగా డీఎస్సీ నిర్వహణలో చోటుచేసుకున్న అక్రమాలు లక్షలాది మంది నిరుద్యోగ యువత, డీఎస్సీ అభ్యర్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ వ్యవహారంపై నైతిక బాధ్యత వహిస్తూ తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని కోరారు.కూటమి ప్రభుత్వం ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత పాటించకుండా సొంత వర్గాలకు అనుకూలంగా వ్యవహరి



స్తోందని, ముఖ్యంగా స్పోర్ట్స్ కోటా ఉద్యోగాల కేటాయింపులో తీవ్ర అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ఈ అంశాలపై సీబీఐతో విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా యువజన విభాగ అధ్యక్షులు కొరివి చైతన్య మాట్లాడుతూ డీఎస్సీ అభ్యర్థులకు పూర్తి న్యాయం జరిగే వరకు వైఎస్సార్సీపీ విద్యార్థి, యువజన విభాగాలు పోరాటాన్ని కొనసాగిస్తాయని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, ధర్నాలు, ర్యాలీల ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు. డీఎస్సీ అక్రమాలను నిరసిస్తూ ఈ నెల 6 నుంచి 9 వరకు రిలే నిరాహార దీక్షలు, 10వ తేదీన విద్యార్థి సంఘాలు, నిరుద్యోగ యువతతో కలిసి భారీ ర్యాలీ, నిరసన కార్యక్రమం నిర్వహించ నున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులు, జిల్లా, నియోజకవర్గ, మండల విద్యార్థి, యువజన విభాగాల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, డీఎస్సీ అభ్యర్థులు మరియు నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యల్ బి.ఆర్.సి.ఈ విద్యార్థినికి ఎస్ బి ఐ ప్లాటినం జూబ్లీ ఆశా స్కాలర్షిప్

మైలవరం ఆగస్టు 04 మనం న్యూస్ః స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎం .టెక్ (వి ఎల్ ఎస్ ఐ ఈ ఎస్ ) ప్రథమ సంవత్సరం విద్యార్థిని తునికిపాటి హర్షిత (25761డి ఏ పి 03), 29-07-2026న 'ఎస్ బి ఐ ప్లాటినం జూబ్లీ ఆశా స్కాలర్షిప్' ద్వారా రూ. 1,36,500/- రూపాయల మొత్తాన్ని అందుకున్నారు. అందుకు సంబందించిన మంజూరైన పత్రాలను ను ఈ రోజు కాలేజ్ ప్రెసిడెంట్ జి. శ్రీనివాస రెడ్డి చేతుల మీదుగా అందుకొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.అప్పారావు, ఎలక్ట్రానిక్స్ కమ్యూని కేషన్ విభాగాధిపతి జి. శ్రీనివాసులు, నార్త్ సౌత్ ఫౌండేషన్ స్కాలర్షిప్ కోఆర్డినేటర్ గూడూరు నాగి రెడ్డి, విద్యార్థిని మరియు తల్లి తండ్రులు



పాల్గొన్నారు. ఇప్పటి వరకు 2025 - 26 విద్యా సంవత్సరానికి 31లక్షల రూపాయలు అందుకున్నారని మరికొన్ని ఫౌండేషన్ల, ట్రస్ట్ ల ఉపకార వేతనాల ఫలితాలు రావాల్సి ఉందని, ఇప్పటి వరకు అందుకున్న ఉపకారవేతనాలలో ఇదే అత్యధిక మొత్తమని ఇన్ఫోసిస్ ద్వారా లక్ష రూపాయల ఉపకార వేతనాలను మా విద్యార్థిని లు ఇద్దరు లంకా వినీల, రేపల్లె రూపశ్రీ అందుకున్నారని స్కాలర్షిప్ కోఆర్డినేటర్ గూడూరు నాగి రెడ్డి తెలియజేసారు. ఈ సందర్భంగా ఉపకార వేతనాలు పొందడానికి సహకరించిన గూడూరు నాగి రెడ్డిని .కళాశాల ప్రెసిడెంట్, ప్రిన్సిపాల్, విభాగాధిపతి, విద్యార్థిని తల్లిదండ్రులు అభినందించారు.

# అభివృద్ధి.. సంక్షేమమే కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనకు ప్రతీక



**▸ గత పాలకుల వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ**

**▸ కూటమి పాలనలో జరిగిన అభివృద్ధిని ఇంటింటికీ తీసుకెళ్తున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

**నందిగామ,ఆగస్టు4(మనం న్యూస్):** కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు గత పాలకుల వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకెళ్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రజల్లోకి విస్తృతంగా వెళ్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం నందిగామ పట్టణం 17వ వార్డులో కూటమి నేతలతో కలిసి డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రతి ఇంటిని సందర్శించి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలతో కూడిన కరపత్రాలను అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధికి ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు.గత పాలకుల హయాంలో అభివృద్ధి పనులు నిర్లక్ష్యానికి గురయ్యాయని, ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని పేర్కొంటూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి సమస్యను ప్రాధాన్యతా క్రమంలో గుర్తించి, ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తున్న తీరును ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రజలకు వివరించారు. నందిగామ నియోజకవర్గ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నామని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కూటమి నేతలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో నందిగామ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని వారు పేర్కొన్నారు.

# గ్రామ దేవతలకు వైభవంగా సారె సమర్పణ



**నందిగామ,ఆగస్టు4(మనం న్యూస్):** నందిగామ మండలం మునగచర్ల గ్రామంలో కొలువైన గ్రామ దేవతలకు ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని గ్రామ ప్రజలు దేవతలకు సారె సమర్పణ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించబడింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మంగళవాయిద్యాలు, అమ్మవారి నామస్మరణలు, కీర్తనల నడుమ భక్తులు కాలినడకన ఆలయాలకు చేరుకున్నారు. అనంతరం గ్రామ దేవతలకు ఆషాడమాస సాంప్రదాయ ప్రకారం పసుపు, కుంకుమ, గాజులు, పట్టు వస్త్రాలు మరియు ఫలహారాలతో కూడిన ప్రత్యేక సారెను సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ ఊరేగింపులో స్థానిక భక్తులు, మహిళలు, విశేష సంఖ్యలో పాల్గొని గ్రామ దేవతల కృపాకటాక్షాలు పొందారు.

# ఘనంగా టి.బి నిర్మూలనా దినోత్సవం ర్యాలీ




**నందిగామ,ఆగస్టు4(మనం న్యూస్):** నందిగామ లో17 ఆంధ్ర బెటాలియన్ ఎన్ సి సి, విజయవాడ వారి పిలుపు మేరకు, మంగళవారం రోజున స్థానిక కాకాని వెంకటరత్నం కళాశాల ఎన్ సి సి క్యాడెట్లు ట్యూబర్క్యులోసిస్ టి.బి నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాల ప్రాంగణం నుండి గాంధీ సెంటర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ సెంటర్లో నిర్వహించిన కార్యక్రమంలో ట్యూబర్క్యులోసిస్ వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించి తగిన చికిత్స పొందాలని, ప్రభుత్వ ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించారు. అలాగే, సమాజంలో టి.బి రహిత భారత నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లెఫ్టినెంట్ డాక్టర్ పులి రజనీకాంత్ మరియు ఎన్సిసి క్యాడేట్స్ పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ ఫుడ్,తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు



**▸ ఆర్య జనని ట్రస్ట్ ,యునైటెడ్ ఎన్జీవో అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్, ఫోరం ఫర్ డెమోక్రసీ సంయుక్త ఆధ్వర్యంలో**

**నందిగామ,ఆగస్టు4(మనం న్యూస్):** నందిగామ మున్సిపాలిటీ పరిధిలో బాబు జగజీవన్ రావ్ ఏసీ హాల్ నందు గర్భిణీ స్త్రీలకు తల్లిపాల వారోత్సవాలలో భాగంగా న్యూట్రిషన్ ఫుడ్ మరియు నిపుణులైన గైనకాలజిస్ట్ లాప్రోస్కోపీ సర్జన్స్ ప్రెగ్నెన్సీల్లో యోగా అవేర్నెస్ మరియు ఆయుష్ డాక్టర్లతో గర్భిణి స్త్రీలకు అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించబడినది. ప్రభుత్వ విప్ మరియు నందిగామ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ తల్లిపాల ఆవశ్యకత గర్భవతులుగా ఉన్నప్పుడు తీసుకోవాల్సిన అటువంటి న్యూట్రిషన్ ఫుడ్ ఆవశ్యకత గురించి వివరించి పలువురు మహిళలకు చీర, జాకెట్ మరియు న్యూట్రిషన్ కిట్ అందజేసి కూటమి ప్రభుత్వం ప్రెగ్నెంట్ ఉమెన్స్ కు ఇస్తున్నటువంటి సౌకర్యాలపై వివరించినారు. పి.డి. షేక్ రుక్షాన బేగం, నందిగామ సిడిపిఓ లక్ష్మి భార్గవి, గర్భిణీ స్త్రీలకు పలు సూచనలు చేసినారు. 300 నంది గర్భిణీ స్త్రీలు, అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్య జనని దశరథ, కొరగంటి హనుమంతరావు, పోరంపడ్డ డెమోక్రసీ ఫౌండర్, బ్రహ్మశ్రీ డాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణ, ఎండి పోరంపూర్ డెమోక్రసీ ఏపీ కన్వీనర్, పొట్లూరి దేవి, జాతీయ అధ్యక్షులు ప్రగతి నారిశక్తి, రాంబాబు యునైటెడ్ ఎన్జీవో అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు, ఏనుగుతాటి నరసింహరాజు, కృష్ణకుమారి పాల్గొన్నారు.





# నందిగామ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శిథిలావస్థలో ఆట పరికరాలు

**నందిగామ,ఆగస్టు4(మనం న్యూస్):** నందిగామలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ఆటస్థలంలోని పరికరాలు శిథిలావస్థకు చేరుకొన్నాయి. జారుడుబల్లతో పాటు ఇతర పరికరాలకు తుప్పు పట్టడంతో ప్రమాదం పొంచి ఉందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఆదివారం ఎంతో మంది(సుమారు వంద మందికి పైగా) తమ పిల్లలను తీసుకొని తల్లిదండ్రులు ఆట స్థానికి వస్తుంటారు. ఆ ఆట పరికరాల వల్ల పిల్లలు ఆడుకునే సమయంలో గాయాలయ్యే ప్రమాదం ఉందని చెబుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్ కు వచ్చే వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అధికారులు వాటికి మరమ్మతులు చేపట్టి పిల్లల మానసిక, శారీరక ఆనందానికి తోడ్పాడాలని తల్లిదండ్రులు మరియు స్థానికులు కోరుతున్నారు.









# తల్లిపాలు బిడ్డకు శ్రేష్టం

పమిడిముక్కల ఆగస్టు 4 (మనం న్యూస్):శిశువు పుట్టిన అరగంటలోపు పట్టించిన తల్లి పాలు బిడ్డకు శ్రేష్టమని పామర్రుఐసిడిఎస్ సూపర్వైజర్ టి అనిత అన్నారు. మండల పరిధిలోని గురజాడ అంగన్వాడీ2 కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు మంగళ వారం నిర్వహించారు. వైద్యారోగ్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి తల్లిపాల విశిష్టతను గర్భిణీ స్త్రీలు, బాలింతలకు వివరించారు. తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి అధికంగా ఉంటుందని తెలిపారు. సెక్టార్ పరిధిలో గల సచివాలయఅడ్మిన్ అంగన్వాడీ కేంద్రం



మహిళా సంరక్షణ కార్యదర్శి అనూష, నిర్వహకురాలు విజయలక్ష్మి పుష్పలత నాగ కన్య లతో పాటు ఆరోగ్య, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా జిల్లా తలగడదీవి బిసి సంక్షేమ వసతి గృహంలో మండలి శత జయంతి వేడుకలు



నాగాయలంక , జులై 4(మనం న్యూస్ ): బందరు మాజీ పార్లమెంట్ సభ్యులు, ఉమ్మడి రాష్ట్రాల మాజీ విద్యాశాఖ మంత్రి దివంగత మండలి వెంకటకృష్ణారావు శత జయంతి వేడుకలు నాగాయలంక మండల పరిధిలోని తలగడదీవి బిసి బాలికల వసతి గృహంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కృష్ణా జిల్లా ప్రభుత్వ బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంక్షేమ శాఖ వసతి గృహ అధికారిణి తోట నాగమణి విద్యార్థుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ ఉన్నత విలువలతో నీతి నిజాయితీతో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులుగా ఉమ్మడి రాష్ట్రాల విద్యాశాఖ మంత్రిగా పదవి నిర్వహించిన మండలి వెంకటకృష్ణారావు నేటి సమాజంలో అందరికీ ఆదర్శప్రాయం అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా శతజయంతి ఉత్సవాలు జరపాలని జీవో జారీ చేయటంతో దివిసీమ గాంధీగా పేరొందిన కృష్ణారావు శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత మండలి కృష్ణారావు చిత్రపటానికి విద్యార్థులను కలిసి నాగమణి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ వసతి గృహ విద్యార్థినిలు సిబ్బంది పాల్గొన్నారు.

# నగరంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో కోడి పందాలపై టాస్క్ ఫోర్స్ ఆకస్మిక దాడి

గుంటూరు ఆగస్టు: 4 (మనం న్యూస్ ప్రతినిధి): మంగళవారం ఉదయం 10:30 గంటలకు నగరంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని వీవీపీ రోడ్, కావేరినగర్,3వ లైన్లో ఉన్న ఖాళీ ప్రదేశంలో కోడి పందాలు నిర్వహిస్తున్నట్లు స్పెషల్ బ్రాంచ్ నగరంపాలెం మరియు టాస్క్ ఫోర్స్ సిబ్బందికి విశ్వసనీయ సమాచారం అందింది.ఈ సమాచారాన్ని



డి.ఎస్.పి కె తెలియజేసి, టాస్క్ ఫోర్స్ సిఐ-2 ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని ఆకస్మికంగా దాడి నిర్వహించారు.పోలీసులను గమనించిన నిర్వాహకులు, పాల్గొన్న వ్యక్తులు అక్కడి నుంచి పరారయ్యారు.ఘటన స్థలంలో నుంచి 2 పందెం పుంజులు,4 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని,తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం నగరంపాలెం పోలీస్ స్టేషన్కు అప్పగించారు.గుంటూరు జిల్లా పోలీసులు కోడి పందాలు, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై నిరంతరం ప్రత్యేక నిఘా కొనసాగిస్తూ, ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అంగన్వాడీలను సంతృప్త స్థాయిలో నిర్వహించాలి




గుంటూరు, ఆగస్టు 4 : (మనం న్యూస్ ప్రతినిధి) అంగన్వాడీలను సంతృప్త స్థాయిలో నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ ఆదేశించారు. మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ జిల్లా స్థాయి సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జరిగింది. పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్ లో ఎల్లప్పుడూ సానుకూల స్పందన పొందేవిధంగా ఎప్పుడూ పనిచేయాలని సూచించారు. ప్రతి అంశాన్ని నిశితంగా తనిఖీ చేయాలని సీడీపీఓ లను, పర్యవేక్షకులను ఆదేశించారు. శాఖకు సంబంధించిన అన్ని నివేదికల్లో - ప్రీస్కూల్ అటెండెన్స్, ఆపార్ ఐడి క్రియేషన్,లబ్దిదారుని ఆభా ఐడి క్రియేషన్, టేక్ హోమ్ రేషన్ పంపిణీ, పాన్ కుడి, ఎ.ఐ.ఇ.సి.డి స్క్రీనింగ్, గ్రోత్ మానిటరింగ్, పి.ఎం.ఎం.వి.వై, సరుకుల నమోదు తదితర శాఖా పరమైన సూచీలకు అనుగుణంగా ఖచ్చితమైన, నాణ్యమైన డేటాను నమోదు చేసి,లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తల్లిపాల ప్రాముఖ్యత, శిశువుల ఆరోగ్యానికి, ఎదుగుదలకు తల్లిపాలు అందించే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.పి.జి. ప్రసూన, సి.డి.పి.ఓ లు,సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# ఘనంగా మండలి వెంకటకృష్ణారావు శత జయంతి

గుంటూరు, ఆగస్టు 4 : (మనం న్యూస్ ప్రతినిధి) ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, విద్యావేత్త, తెలుగు భాషా సంస్కృతి పరిరక్షకుడు, మాజీ విద్యాశాఖ మంత్రి మండలి వెంకటకృష్ణారావు శత జయంతి ఉత్సవాలు సందర్భంగా మంగళవారం ఘనంగా నివాళులు అర్పించారు.కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె .ఖాజావలి,ఘనంగా నివాళులు అర్పించారు. మండలి వెంకటకృష్ణారావు శత జయంతి ఉత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర సాంస్కృతిక శాఖ నిర్ణయించింది.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వెంకటకృష్ణారావు జీవిత విశేషాలు, విద్యా రంగానికి, తెలుగు భాషాభివృద్ధికి, సామాజిక సేవకు ఆయన చేసిన విశిష్ట సేవలను వివరించారు. యువతలో సేవా భావం, దేశభక్తి, తెలుగు భాష పట్ల గౌరవాన్ని పెంపొందించేలా వ్యవహరించారని అన్నారు. మండలి వెంకటకృష్ణారావు ఆశయాలను భావితరాలకు చేరవేయడం, ఆయన చేసిన సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని



పేర్కొన్నారు. మండలి వెంకట కృష్ణారావు తెలుగు జాతి గర్వించదగ్గ నాయకుల్లో ఒకరని, ఆయన రాజకీయవేత్త, గాంధేయవాది ,సంఘసేవకుడు, విద్యా-సాంస్కృతిక పరిరక్షకుడుగా సేవలు అందించారని అన్నారు. ప్రజాసేవను జీవిత ధ్యేయంగా తీసుకొని నిరాడంబర జీవనం గడిపిన ఆయనను 'దివిసీమ గాంధీ' అని గౌరవంగా పిలవడం,ఆయన పట్ల ప్రజలకు గల గౌరవం తెలియజేస్తుందన్నారు. గ్రామీణాభివృద్ధి, విద్య, సామాజిక సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇచ్చారన్నారు .దివిసీమ ప్రాంత అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు.2026లో ఆయన శత జయంతి ఉత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుపుటకు నిర్ణయించడం ముదావహం అన్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక అధికారి రమ్య, కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి మల్లేశ్వరి,స్టెప్ సి.ఇ.ఓ పి.వి.ఎన్.సత్యనారాయణ, మాజీ ఏపీ పోలీసు అధికారుల సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి డి.సుబ్రహ్మణ్యం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విశ్రాంత జాయింట్ రిజిస్ట్రార్, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వి. మాణిక్యాలరావు,సీనియర్ సిటిజన్ మాధా రాధాకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మండలి వెంకటకృష్ణారావుకు నివాళ్లర్పించిన ఎస్పీ

గుంటూరు ఆగస్టు: 4 (మనం న్యూస్ ప్రతినిధి): మాజీ మంత్రి, ప్రముఖ రాజకీయవేత్త, ప్రజానాయకుడు స్వర్గీయ మండలి వెంకటకృష్ణారావు జయంతి సందర్భంగా గుంటూరు జిల్లా పోలీస్ శాఖ ఆయనకు ఘనంగా నివాళులర్పించింది. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఐపీస్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో తనదైన ముద్ర వేసిన మహోన్నత నాయకుడిగా మండలి వెంకటకృష్ణారావు చిరస్థాయిగా నిలిచారు. ప్రజాసేవే పరమావధిగా భావించి జీవితాంతం ప్రజల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేసిన ఆయన, రాజకీయాల్లో నిజాయితీ, నిబద్ధత, విలువలకు ప్రతీకగా నిలిచారు. ఆయన నిరాడంబర జీవనం, సేవా దృక్పథం నేటికీ రాజకీయ నాయకులకు, ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. ప్రజా నాయకుడిగా విశిష్ట సేవలు.దివిసీమ ప్రాంత ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. గ్రామీణాభివృద్ధి, విద్య, వ్యవసాయం, మౌలిక వసతుల అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం వంటి అంశాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించారు.

## 1977 దివిసీమ ఉప్పెన సమయంలో మానవతా సేవలు

1977లో దివిసీమను అతలాకుతలం చేసిన భయంకర తుఫాను, ఉప్పెన అనంతరం వేలాది మంది బాధితులకు సహాయం అందించడంలో మండలి వెంకటకృష్ణారావు గారు విశేష సేవలందించారు. సహాయక చర్యలను సమన్వయం చేయడం, బాధితులకు ఆహారం, వైద్య సహాయం, ఆశ్రయం కల్పించడం, పునరావాస కార్యక్రమాలను వేగవంతం చేయడం ద్వారా సాధారణ పరిస్థితులు పునరుద్ధరించడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయి.

## తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతికి విశేష కృషి

రాజకీయ నాయకుడిగానే కాకుండా తెలుగు భాష, సాహిత్యం,కళలు,సంస్కృతికి విశేష సేవలు అందించారు. 1975లో నిర్వహించిన ప్రపంచ తెలుగు మహాసభల విజయవంతమైన నిర్వహణలో కీలక పాత్ర పోషించి,తెలుగు భాష వైభవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పడంలో విశేష కృషి చేశారు.మంత్రిగా సమర్థవంతమైన పాలన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో విద్యాశాఖ, సాంస్కృతిక వ్యవహారాలు, పునరావాస శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజాకేంద్రీకృత నిర్ణయాలు తీసుకున్నారు. విద్యాభివృద్ధి, సాంస్కృతిక పరిరక్షణ, ప్రకృతి వైపరీత్యాల బాధితుల పునరావాసం వంటి రంగాల్లో ఆయన అందించిన సేవలు చిరస్మరణీయంగా నిలిచాయి. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన స్వర్గీయ మండలి వెంకటకృష్ణారావు జీవితం, ఆశయాలు, సేవలు భావి తరాలకు స్ఫూర్తిదాయకం. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా గుంటూరు జిల్లా ఎస్పీ ఆకాంక్షించించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఆర్ ఐ కృష్ణయ్య ,స్పెషల్ బ్రాంచ్ సిఐ మల్లికార్జున , పోలీస్ స్టాఫ్ డిపిఓ స్టాఫ్ పాల్గొన్నారు



# జిల్లా పరిషత్‌లో మండలి వెంకట కృష్ణారావు శతజయంతి ఉత్సవాలు



**గుంటూరు ఆగస్టు 4 (మనం న్యూస్ ప్రతినిధి ):** ఈ కార్యక్రమములో మొదటగా చైర్ పర్సన్ కత్తెర హెని క్రిష్టినా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తదుపరి ఆయన గురించి మాట్లాడుతూ చిన్ననాటి నుంచే మహాత్మా గాంధీ సిద్ధాంతాల ప్రభావానికి లోనైన మండలి వెంకట కృష్ణారావు 1941లో వ్యక్తి సత్యాగ్రహ ఉద్యమానికి మద్దతు తెలుపుతూ విద్యార్థులతో కలిసి పాల్గొన్నారని, 1942లో 'జాతీయ విద్యార్థి సంఘం' అధ్యక్షుడిగా ఎన్నికయి 1943లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారని, అవనిగడ్డ శాసనసభ నియోజకవర్గం నుంచి 1972 లో ఏకగ్రీవంగా ఎన్నికైన శాసన సభ్యుడు,గాంధేయవాది అని, 1974 లో ఆయన విద్యా - సాంస్కృతిక వ్యవహారాల మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.1975 రాక్షస నామ సంవత్సరం ఉగాదినాడు ప్రపంచములో వివిధ దేశాలలో ఉన్న తెలుగువారందరినీ ఏకంచేసి ప్రథమ ప్రపంచ తెలుగు మహాసభలను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమ నిర్వహణ కమిటీకి మండలి వెంకట కృష్ణారావు కార్యనిర్వాహక అధ్యక్షునిగా వ్యవహరించారని, 1957లో బందరు లోక్సభ నియోజకవర్గం నుండి భారత జాతీయ కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికై రెండవ లోక్సభ సభ్యుడిగా పనిచేశారు. ఆ సమయంలో అత్యంత యువ పార్లమెంటు సభ్యులలో ఒకరిగా గుర్తింపు పొందారు. లోక్సభ సభ్యుడిగా పనిచేసిన కాలంలో దివిసీమ అభివృద్ధి, గ్రామీణ రహదారులు, మత్స్యకారుల సంక్షేమం, కృష్ణానది ముఖద్వార అభివృద్ధి,తీరప్రాంత భద్రత వంటి అంశాలను పార్లమెంటులో ప్రస్తావించారు. ముఖ్యమంత్రి పి.వి. నరసింహారావు మంత్రివర్గంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జలగం వెంగళరావు మంత్రివర్గంలో విద్య, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిగా పనిచేశారని తెలియచేశారు.మండలి వేంకట కృష్ణారావు 'దివిసీమ గాంధీ'గా ప్రజల మన్ననలనందుకున్నారు. 'బాధలలో ఉన్న వారిని మనమే ముందు వెళ్లి ఓదార్చాలని'వారు ఆచరించి చెప్పిన మాటలు దివి సీమ వరదలలో వారు ప్రజలకు చేసిన సేవలను తన చిన్న తనములో పెద్దలు కథలుగా చెప్పగా విన్నానని చైర్ పర్సన్ కత్తెర హెని క్రిష్టినా, గుర్తు చేసుకున్నారు.ఈయన సమాజానికి చేసిన సేవలను మార్గదర్శకముగా చేసికొని ప్రజలు అందరు ఆచరించాలని సూచించారు.ఈ కార్యక్రమములో ఉప ముఖ్యకార్యనిర్వహణా దికారి సి.హెచ్ కృష్ణా ,గణాంకాధికారి, మరియు జిల్లా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆయుష్ విభాగాలకు స్థల పరిశీలన చేసిన సి.సి.ఆర్.వై.ఎన్ బృందం



**గుంటూరు, ఆగస్టు 4 : (మనం న్యూస్ ప్రతినిధి):** ఆయుష్ ఆసుపత్రి, అనుబంధ సంస్థలు ఏర్పాటుకు ప్రత్తిపాడు మండలం నడింపాలెం గ్రామ పరిధిలో స్థల పరిశీలన జరిగింది.కేంద్ర యోగ మరియు ప్రకృతి వైద్య పరిశోధన మండలి సంచాలకులు డా.జ్యోతి కేశ్వాణి , ఆయుష్ మంత్రిత్వ శాఖ సీనియర్ ప్రాజెక్టు మేనేజర్ - కన్సల్టెంట్ ప్రమోద్ వర్మ , పరిశోధన అధికారి డా. ఎన్.వి. జ్ఞాన దీప్ తటావర్తి పరిశీలించారు. జిల్లా కలెక్టర్ సి.యం. సాయికాంత్ వర్మ వివరాలు తెలిపారు. గుంటూరు పట్టణానికి అతి సమీపంలో ఆయుష్ ఆసుపత్రి, అనుబంధ సంస్థలు రావడం వలన ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు శాసన సభ్యులు డా.బూర్ల రామాంజనేయులు,రాష్ట్ర ఆరోగ్య శాఖ జాయింట్ సెక్రటరీ,ఆయుష్ విభాగం సంచాలకులు ఆర్.గోపాల కృష్ణ ,రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, తహసిల్దార్ వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ చిన్ని చొరవతో 55 కుటుంబాలకు ఊరట

**▶▶ రూ. 67.74 లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

**విజయవాడ తూర్పు, ఆగస్టు 4 (మనం న్యూస్):** అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాల కు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.67.74 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఆదేశాల మేరకు ఆయన కార్యాలయం ద్వారా మొత్తం 55 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్, ఎల్వోసీ చెక్కులను అందజేశారు.విజయవాడ పార్లమెంట్ పరిధిలోని తూర్పు, పశ్చిమ, సెంట్రల్ నియోజకవర్గాలతో పాటు తిరువూరు, గంపలగూడెం, విస్సన్నపేట, ఎ.కొండూరు ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు ఈ సహాయం అందింది. అనారోగ్యం కారణంగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఈ నిధులు అండగా నిలుస్తాయని ఎంపీ కార్యాలయం తెలిపింది.కూటమి ప్రభుత్వం పేదలకు వైద్య చికిత్స డబ్బుల కొరతతో ఆగిపోకుండా చూడటమే లక్ష్యంగా పనిచేస్తోందని పేర్కొంది. అర్హులైన ప్రతి కుటుంబానికి



సీఎంఆర్ఎఫ్ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, ప్రజలకు అవసరమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి సారించిందని వెల్లడించింది. పార్లమెంట్ పరిధిలో విజయవాడ మూడు నియోజకవ ర్గాలతో పాటు విస్సన్నపేట నుంచి 10 మంది, గంపలగూడెం నుంచి 4 మంది, తిరువూరు నుంచి 12 మంది, ఎ.కొండూరు నుంచి 6 మంది, ఎల్వోసీ ద్వారా 14 మంది కలిపి మొత్తం 55 కుటుంబాలకు చెక్కులు అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి, ఎంపీ చిన్నికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు బొప్పన భావకుమార్, చెన్నుపాటి గాంధీ, ఎర్నేని వేదవ్యాస్, సంతోష్, రేగళ్ల లక్ష్మణరావు, పాల మాధవ్, కొండ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో దురుసుగా ప్రవర్తిస్తే సహించం



**▶▶ ఈఓ వి.కె. సీనా నాయక్**

**విజయవాడ,ఇంద్రకీలాద్రి ఆగస్టు 4 (మనం న్యూస్):** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివారి దేవస్థానానికి వచ్చే భక్తుల పట్ల సెక్యూరిటీ సిబ్బంది మర్యాదగా వ్యవహరించాలని, దురుసుగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని దేవస్థానం కార్యనిర్వహణా దికారి వి.కె. సీనా నాయక్ హెచ్చరించారు. దేవస్థానం ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో అజైల్ సెక్యూరిటీ ఏజెన్సీ పనితీరుపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.విధుల్లో ఉన్న సమయంలో మొబైల్ ఫోన్ల వినియోగాన్ని పూర్తిగా నిషేధిస్తున్నట్లు ఈఓ స్పష్టం చేశారు. భక్తుల భద్రత, క్యూలైన్ నిర్వహణపై మాత్రమే సిబ్బంది దృష్టి కేంద్రీకరించాలని, నిర్లక్ష్యం లేదా దురుసు ప్రవర్తన కనిపిస్తే సంబంధిత సిబ్బందిని వెంటనే విధుల నుంచి తొలగిస్తామని హెచ్చరించారు. ఆలయానికి వచ్చే భక్తులను 'జై భవానీ' అంటూ సాంప్రదాయబద్ధంగా స్వాగతించాలని, పార్కింగ్ ప్రాంతాల్లో వాహనాల రద్దీని క్రమబద్ధీకరించి భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు.నిబంధనలు పాటించని సెక్యూరిటీ సిబ్బందిపై వ్యక్తిగతంగా చర్యలు తీసుకోవడంతో పాటు, అజైల్ సెక్యూరిటీ ఏజెన్సీపై భారీ జరిమానాలు విధించి, అవసరమైతే కాంట్రాక్టును కూడా రద్దు చేస్తామని ఈఓ సీనా నాయక్ హెచ్చరించారు.

# పదిలో ప్రథమంలో నిలిచిన విద్యార్థులకు విమాన ప్రయాణం



**▶▶ పూర్వ విద్యార్థి, దాత మొవ్వా రమేష్**

**▶▶ దాత రమేష్,రంగలక్ష్మి దంపతులను సన్మానించిన ఉపాధ్యాయులు**

హనుమాన్ జంక్షన్: ఆగస్ట్ 04 ( మనం న్యూస్ ): జిల్లా పరిషత్తు పాఠశాల పూర్వ విద్యార్థి మొవ్వా రమేష్,రంగలక్ష్మి దంపతులు తమ దాతృత్వంతో,మూడు లక్షల రూపాయలతో పాఠశాల ఆట స్థలం రబ్బిష్ తో మెరక చేయించారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తోట పుష్పావతి తెలిపారు గత సంవత్సరం 2025-2026 సంవత్సరంలో అప్పనవీడు జిల్లా పరిషత్ హైస్కూల్ నుంచి పెదపాడు మండలం లో ప్రథమ స్థానం సాధించిన బీరం రేవతికి 15,000, వేల రూపాయలు,ద్వితీయ స్థానం సాధించిన ఎస్ ప్రశాంతి కి 10,000,వేల రూపాయలు, తృతీయ స్థానం సాధించిన ఇద్దరు జి ఎస్ వి గణేష్,మట్టా లక్ష్మి వెంకటేశ్వరమ్మ ఇరువురుకు ఐదేసి వేల రూపాయలు చొప్పున ఇటీవల జరిగిన మెగా పేరెంటి టీచర్ 4.ఓ సందర్భంగా విద్యార్థులకు అందించారు. వచ్చే విద్యా సంవత్సరం పదో తరగతి ఫలితాలలో 570 మారక్స్ దాటిన ప్రతి విద్యార్థిని హైదరాబాదు విమానం లో వెళ్ళుటకు ఏర్పాటు చేస్తానని,ఆర్థిక సహకారా అందిస్తాని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచి మార్కులు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని దాత దానశీలి మొవ్వా రమేష్ ప్రకటించారు.ఇటీవల రాష్ట్ర స్థాయి ఖో ఖో క్రీడల్లో రాష్ట్రస్థాయి లో పాల్గొన్న 5 గురు విద్యార్థులకు ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయలు చొప్పున ప్రోత్సాహ బహుమతి అందిస్తూ చదువుతోపాటు క్రీడలు పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వ్యాయామ ఉపాధ్యాయులు నాగేశ్వరరావుకు సూచించారు విద్యార్థుల విద్య అవసరాలకు తన తోడ్పాటు ఎల్లప్పుడూ ఉంటుందని పాఠశాల అభివృద్ధి కమిటీ ప్రెసిడెంట్ మారుబోయిన కోటేశ్వరరావుకు తెలిపారు ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి,దాత మొవ్వా రమేష్ దంపతులను పాఠశాల హెచ్ ఎం పుష్పావతి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ మాగంటి లక్ష్మీ దుర్గ విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# యువతకు ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రం ప్రారంభించిన. బొండాఉమా, ఎం.ఏ. షరీఫ్



**విజయవాడ, సెంట్రల్ ఆగస్టు 5 (మనం న్యూస్):** సెంట్రల్ నియోజకవర్గంలోని 25వ డివిజన్, ఏలూరు రోడ్డులో ది యంగ్ మెన్స్ ముస్లిం అసోసియేషన్ (లైబ్రరీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ప్రభుత్వ విప్, బొండా ఉమామహేశ్వరరావు, మాజీ శాసనమండలి చైర్మన్ ఎం.ఏ. షరీఫ్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో కంప్యూటర్ పరిజ్ఞానం ప్రతి విద్యార్థి, యువకుడికి అత్యంత అవసరమని అన్నారు. ఉచితంగా నాణ్యమైన కంప్యూటర్ శిక్షణ అందించడం ద్వారా యువతలో సాంకేతిక నైపుణ్యాలు పెంపొందడంతో పాటు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ముస్లిం సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, యువత, విద్యార్థులు, స్థానిక ప్రముఖులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను శివప్రకాశ్



విజయవాడ తూర్పు, ఆగస్టు 4 (మనం న్యూస్)ః రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ను భారతీయ జనతా పార్టీ జాతీయ సహసంఘటనా ప్రధాన కార్యదర్శి శివ ప్రకాష్ మంగళవారం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఇటీవల భుజానికి శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిని శివప్రకాశ్ అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా పూర్తిస్థాయిలో కోలుకుని ప్రజాసేవలో మరింత చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు.ఈ భేటీలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్, రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ పాల్గొన్నారు.

## పార్టీ ఉన్నతి, విజయమే లక్ష్యంగా కృషి చేయాలి




**▶▶ యువజన విభాగంలో నూతనంగా నియమితులైన నాయకులకు ఘన సన్మానం**

**▶▶ తన్నీరు నాగేశ్వరరావు, కొరివి చైతన్య శుభాకాంక్షలు**

జగ్గయ్యపేట ఆగస్టు 4 మనం న్యూస్ః వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి యువ నాయకుడు అంకితభావంతో పనిచేయాలని జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. జగ్గయ్యపేట పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇటీవల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, జిల్లా పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్ సూచనలతో, జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు సిఫారసుపై పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటించిన జిల్లా, పట్టణ, మండల స్థాయి నూతన పదవులు పొందిన నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ, పార్టీ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజల మధ్య నిరంతరం పనిచేయాలని సూచించారు. పదవులు హోదా కోసం కాకుండా ప్రజలకు సేవ చేసే బాధ్యతగా భావించి పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయి వరకు తీసుకెళ్లాలని అన్నారు. యువత పార్టీకి వెన్నెముక లాంటిదని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అయ్యేలా ప్రతి నాయకుడు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా యువజన విభాగ అధ్యక్షులు కొరివి చైతన్య మాట్లాడుతూ, పార్టీ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా యువజన విభాగం చురుకైన పాత్ర పోషించాలని కోరారు. సన్మానం పొందిన నాయకులు:- పానుగంటి లక్ష్మీ త్రివేణి - జిల్లా అంగన్వాడీ విభాగ ప్రధాన కార్యదర్శ- చావా పిచ్చయ్య - జిల్లా మున్సిపల్ విభాగ కార్యదర్శ- రామిణీ ఉపేందర్ రెడ్డి - జగ్గయ్యపేట పట్టణ యువజన విభాగ అధ్యక్షుడు- సయ్యద్ షావుద్దీన్ - జగ్గయ్యపేట మండల యువజన విభాగ అధ్యక్షుడు- కొట్టే నగేష్ - వత్సవాయి మండల యువజన విభాగ అధ్యక్షుడు- కొయ్యు అంజిత్ కుమార్ (బాబి) - పెనుగంచిప్రోలు మండల యువజన విభాగ అధ్యక్షుడు- కటార్పు కృష్ణ - నందిగామ మండల ఏటి పట్టు గ్రామాల యువజన విభాగ అధ్యక్షుడు ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులు, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు, యువజన విభాగ ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేచొరవతో సీఎంఆర్ఎఫ్ ఎల్.ఓ.సి మంజూరు



మైలవరం ఆగస్టు 04 మనం న్యూస్ః స్థానిక నియోజకవర్గ ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలుస్తూ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు సిఫార్సు మేరకు ఆ గ్రామానికి చెందిన పి.వెంకటరత్నంకు చికిత్స నిమిత్తం రూ.1,52,000 విలువైన సీఎంఆర్ఎఫ్ ఎల్.ఓ.సి (లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరైంది. ఈ ఎల్.ఓ.సి ని ఎమ్మెల్యే కార్యాలయంలో టీడీపీ సీనియర్ నాయకులు లంక లితీష్ లబ్ధిదారునికి అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలకు అత్యవసర వైద్య సహాయం అందించడంలో ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తు న్నారని తెలిపారు. తమకు ఆర్థిక భరోసా కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే కార్యాలయం ద్వారా వైద్య సహాయం వేగంగా అందించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## అభివృద్ధి సంక్షేమం ప్రతి ఇంటికి చేర్చడమే ప్రభుత్వాల లక్ష్యం

**▶▶ జగ్గయ్యపేట పట్టణంలోని ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)**



జగ్గయ్యపేట ఆగస్టు 4 మనం న్యూస్ః రెండేళ్ల పాలనలో సాధించిన అభివృద్ధిని ,ప్రజలకు అందించిన సంక్షేమాన్ని ప్రతి ఇంటికి చేర్చడమే లక్ష్యమని ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు. పట్టణంలోని 58వ బూత్ మసీదు సెంటర్ పరిధిలో నిర్వహించిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో జగ్గయ్యపేట శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) స్థానిక నాయకులు, పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ ఇంటింటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా సాధికారత, మౌలిక వసతుల అభివృద్ధి, సామాజిక భద్రత, పెన్షన్లు, రైతు సంక్షేమం వంటి రంగాల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం ద్వారా కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన అభివృద్ధిని, ప్రజలకు అందించిన సంక్షేమాన్ని ప్రతి ఇంటికీ చేర్చడమే లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల అభిప్రాయ ాలను తెలుసుకుంటూ, వారి సూచనలను స్వీకరిస్తూ మరింత మెరుగైన పాలన అందించేందుకు ఈ కార్యక్రమం దోహద పడుతుందని పేర్కొన్నారు. అలాగే జగ్గయ్యపేట నియోజకవర్గంలో గత రెండేళ్లుగా రహదారులు, తాగునీటి సౌకర్యాలు, విద్యా, వైద్య రంగాల బలోపేతం, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి, రైతులు, మహిళలు, యువత కోసం చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకువచ్చాయని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య వివరించారు. నియోజకవర్గ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, ప్రతి గ్రామం, ప్రతి వార్డుకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నూకల కుమార్ రాజా,పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ లు గొట్టే నాగరాజు,దువ్వల రామకృష్ణ, నియోజకవర్గ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్ అక్బర్, తెలుగుదేశం పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు షేక్ మదార్ సాహెబ్, పట్టణ ముస్లిం మైనార్టీ నాయకులు సయ్యద్ ఉమ్మర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు మొగిలి సైదులు, ముళ్ళపూడి అప్పారావు,మాజీ కౌన్సిలర్ షేక్ ఖాసిం,మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మల్లెల కొండయ్య, కావేటి కృష్ణ, గంజనబోయిన శ్రీను,కుంభ కోటి,షేక్ మాఫియా, షేక్ మన్సూర్, షేక్ బాలే బాబు, షేక్ బిలాల్, సయ్యద్ అబూ బకర్, ఇలియాస్ వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యల్.బి.ఆర్.సి.ఈ లో ' యాంటీ ర్యాగింగ్, సైబర్ సెక్యూరిటీ, డ్రగ్ అబ్యూస్ ' పై అవగాహనా సదస్సు



మైలవరం ఆగష్టు 04 మనం న్యూస్ :స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల లో జాతీయ సేవా పథకం ఆధ్వర్యం లో పట్టణ పోలీస్ వారి సంయుక్త సహకారం తో ' యాంటీ ర్యాగింగ్, సైబర్ సెక్యూరిటీ మరియు డ్రగ్ అబ్యూస్' అనే అంశం పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డి.సి.పి రూరల్, యల్ ఒ, యన్.టి.ఆర్, డిస్ట్రిక్ట్, బి.లక్ష్మి నారాయణ, డి.సి.పి అడ్మిన్, యన్. టి.ఆర్ పోలీస్ కమిషనరేట్ కె.జి.వి సరిత, ఏ.సి.పి, పి.రామ చంద్ర రావు, సి.ఐ. కె.కిషోర్ బాబు, ఎస్సై, కె.సుధాకర్, ముఖ్య అతిధులు గా విచ్చేసారు. ఈ సందర్భంగా యన్. టి.ఆర్ పోలీస్ కమిషనరేట్, కె.జి.వి సరిత మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు 112, 1098, 1930, 1972 హెల్ప్ లైన్ నంబర్స్ పై అవగాహన కల్పించారు. అలాగే డిజిటల్ ఫుట్ ప్రింట్ ద్వారా నేర చరిత గురించి, పోక్సో నేరాలకు సంబం ధించి కొన్ని యదార్ధ సంఘటనల గురించి చెప్పి అవగాహన కల్పించారు. ఆంటీ - రాగ్గింగ్ పై అవగాహనా చాలా ముఖ్యమని, ప్రతి ఒక్కరు క్రమశిక్షణ తో మెలిగి మొదటి సంవత్సరం విద్యార్ధులతో చెడుగా ప్రవర్తించకుండా, ర్యాగింగ్ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని అలాగే అందరితో కలసి మెలసి ఉండాలని, ప్రతి విద్యార్థి, విద్యార్థిని తాము ఎంచు కున్న విభాగంలో కష్టపడి, ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. ర్యాగింగ్ కార్యక్రమాలలో పాల్గొని బంగారు భవిష్యు ను నాశనం చేసుకోరాదని అలాగే ప్రతి ఒక్కరితో సోదర సోదరి భావంతో మెలగాలని తెలిపారు. యన్.టి.ఆర్, డిస్ట్రిక్ట్, బి.లక్ష్మి నారాయణ ఐ.పి.యస్, ప్రసంగిస్తూ విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణ తో ఉండి మంచి విద్యా వంతులగా మెలగాలని, ర్యాగింగ్ భూతానికి దూరంగా ఉండాలని, ర్యాగింగ్ వల్ల ఎదురయ్యే పరిణామాలు, వివిధ సెక్షన్ యొక్క శిక్షల గురించి విపులంగా వివరించారు. ఏ.సి.పి, పి.రామ చంద్ర రావు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు యువత జీవితాలను చిత్తు చేస్తున్నాయిని మత్తు పదార్ధాలతో విద్యార్థులు విలువైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారన్నారు అలాగే యువత మత్తు పదార్ధాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని, జీవితాన్ని కాపాడు కోవాలని, దేశంలో మాదక ద్రవ్యాల డిమాండ్ తగ్గింపుకు మరియు యువతలో మాదక ద్రవ్య దుర్వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి అవగాహన కల్పించే లక్ష్యంతో, ఉన్నత విద్యాసంస్థలు, విశ్వ విద్యాలయ ప్రాంగణాలు, పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించిలాని తెలిపారు. స్థానిక సి.ఐ. కె.కిషోర్ బాబు మరియు ఎస్సై, కె.సుధాకర్ మాట్లాడుతూ సైబర్ క్రైమ్ జీవితాలను చిత్తు చేస్తున్నాయిని వాటి వలన విద్యార్థులు విలువైన జీవితాన్ని నాశనం చేసు కుంటున్నారన్నారు. అలాగే యువత ఆన్లైన్ యాప్ లకు దూరంగా ఉండి జీవితాన్ని కాపాడుకోవాలన్నారు. ఈనాటి యువతరాన్ని దారి మళ్ళించి సోషల్ మీడియా లో ఆక్టివ్ గా ఉంటూ ఎటువంటి సెక్యూరిటీ లేని యాప్స్ ని మొబైల్ లో ఉపయోగిస్తూ ఆన్లైన్ మోసాలకు గురి అవుతున్నారు. తద్వారా ఆన్లైన్ మోసగాళ్లు మనల్ని బెదిరించి మన నుండి డబ్బులు వసూళ్లు చేస్తున్నారు, ఎక్కువగా యువత ఇంటర్నెట్, సోషల్ మీడియా లో ఫొటోస్ పెట్టడం వలన సైబర్ నేరగాళ్లు వాటిని ఉపయోగించుకొని వివిధ నేరాలను చేయడానికి పాలుపడుతున్నరని వారు విద్యార్థులకు వివరించారు. కళాశాల ప్రెసిడెంట్ జి. శ్రీనివాస రెడ్డి, మాట్లాడుతూ యువత ఆన్లైన్ బెట్టింగ్స్ దూరంగా ఉండాలని మరియు ఇంటర్నెట్ కి వినియోగచటం వలన అనేక అనర్ధాలు జరుగుతాయని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.అప్పారావు మాట్లాడు తూ ఈనాటి యువతరాన్ని దారి మళ్ళించి చెడు మార్గాల్లో నడిపిస్తున్న దురలవాట్లలో మాదక ద్రవ్యాల వినియోగం తీవ్రమైనదని ధూమపానం, మద్యపానం వంటి వ్యసనాల కన్నా తీవ్రమైన ప్రభావకాలు. కొంతమంది డ్రగ్స్ కోసం నేరాలు చేసేందుకు కూడా బాధితులు వెనకాడరని స్నేహితులు, బాంధ వ్యాలను మరిచి ఒంటరిగా కుంగిపోయి మత్తు పదార్ధాలు ఎక్కువ వాడటం వల్ల చివరికి ఆత్మహత్యలకు కూడా దారితీయోవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.గిరిజా మణి , ఎస్సై 2 , జి.కొండూరు. ఎస్ శ్రీను , రెడ్డిగూడెం ఎస్సై కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి, ప్రిన్సిపాల్ కె.అప్పారావు, జాతీయ సేవా పథకం అధికారి బి.శివ హరి ప్రసాద్, ఎస్.ఉమా మహేశ్వర రెడ్డి, ఈగల్ క్లబ్ కో ఆర్డినేటర్ శీలం శ్రీనివాసరెడ్డి, వివిధ విభాగపు ఆంటీ రాగ్గింగ్ కో-ఆర్డినేటర్స్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి డివిజన్‌లో రూ.10 కోట్లకు తగ్గకుండా అభివృద్ధి పనులు

- ఎమ్మెల్యే గళ్ళా మాధవి
- గుంటూరు పశ్చిమ

**నియోజకవర్గం 33వ డివిజన్ లో రూ.1.19 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



**గుంటూరు పశ్చిమ ఆగస్టు: 4 (మనం న్యూస్ ప్రతినిధి)**: నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోందని, ప్రతి డివిజన్లో రూ.10 కోట్లకు తగ్గకుండా అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. మంగళవారం 33వ డివిజన్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన నిర్వహించారు.ఈ సందర్భంగా 33వ డివిజన్ బ్రాడిపేట 2/17లోని బండ్లమూడి హనుమాయమ్మ కళాశాల సమీపంలో రూ.77 లక్షల వ్యయంతో 2/17 నుంచి 2/19 వరకు సీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే లక్ష్మీపురం 1వ లైన్ నుంచి పండరిపురం అడ్డరోడ్డు వరకు రూ.42.80 లక్షలతో సీసీ డ్రెయిన్లు, ఆర్సీసీ కల్వర్టుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మొత్తం రూ.1.19 కోట్ల (రూ.119.80 లక్షలు) విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని,గత పదేళ్లలో రోడ్లు, డ్రెయినేజీలు, తాగునీటి సదుపాయాలు, విద్యుత్ వ్యవస్థలు సరైన స్థాయిలో లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు .గత పాలకులు ప్రజల అవసరాలను కాకుండా రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని కొంతమంది వర్గాలకే పరిమితమై అభివృద్ధి పనులు చేపట్టారని విమర్శించారు.అయితే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలందరినీ సమానంగా చూస్తూ ఎలాంటి వివక్ష లేకుండా ప్రతి ప్రాంతంలో అభివృద్ధి పనులు చేపడుతోందన్నారు.గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతంలో సీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్లు,తాగునీటి సదుపాయాలు,ఇతర మౌలిక వసతుల పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా బాధ్యతాయుతంగా పనిచేస్తున్నామని తెలిపారు. 33వ డివిజన్లో ఇప్పటికే సుమారు రూ.5 కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజలకు అందించామని, నేడు మరో రూ.1.19 కోట్ల పనులకు శంకుస్థాపన చేశామని చెప్పారు. అదనంగా రూ.3 కోట్లకు పైగా పనులు అంచనాల దశ పూర్తి చేసుకుని టెండర్ల కోసం సిద్ధంగా ఉన్నాయని వెల్లడించారు. ఈ రెండు సంవత్సరాల కాలంలోనే ప్రతి డివిజన్లో రూ.10 కోట్లకు తగ్గకుండా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతోందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని కూడా సమాన ప్రాధాన్యతతో అమలు చేస్తున్నామని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కూటమి నాయకులు, ప్రజలు కలిసి ముందుకు సాగుతున్నారని, ప్రజల ఆశీస్సులతో అభివృద్ధి - సంక్షేమ కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోపురి నరేంద్ర, చింతకాయల శివ,వెంకటేష్ యాదవ్,నారాయణ రెడ్డి, గాయత్రి బెహరా, నాగరాజు,గోపి, బైరి కళ్యాణ్,ఉప్పుటూరి పేరయ్య,లక్ష్మి, ద్వారా పుల్లమ్మ,గుర్రం మల్లీశ్వరి,నిమ్మల ప్రశాంత్, కుంటా గోపి,దొంతి చంద్ర శేఖర్ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో మహేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జడ్ పి హెచ్ హై స్కూల్ విద్యార్థులకు కాపీ రైట్స్ పంపిణీ,పెన్స్

- విద్యార్థులకు కాపీ రైట్స్ బుక్స్,పెన్స్ అంద జేస్తున్న ఇట్టా భాస్కర్, రాంబాబు



**తాడేపల్లి, ఆగస్టు 4, మనం న్యూస్**: రాష్ట్ర ఐటీ ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో మహేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం తాడేపల్లి జడ్పి హెచ్ హై స్కూల్లో 6,7,8,9, తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సుమారు 5000/- వేల రూపాయల విలువ గల తెలుగు,ఇంగ్లీష్,హింది కాపీ రైట్స్ బుక్స్,పెన్స్, నేషనల్ ఫ్లాగ్ బ్యాడ్జీస్, అందచేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగాటీడీపీ ఎస్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు ఇట్టా భాస్కర్,పాల్గొని బుక్స్ అందచేశారు.ఈకార్యక్రమంలో మహేష్ ఫౌండేషన్ చైర్మన్ గల్లా స్రవంతి,ట్రజరర్ రాంబాబు,సెక్రటరీ నర్రా అరుణ్ బాబు,గాడి శివ,స్కూల్ ప్రధానో పాధ్యాయులు భీమిరెడ్డి తాతిరెడ్డి, శ్రీదేవి,ఇర్ఫాన్, తదితరులుపాల్గొన్నారు.

# నగరంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో కోడి పందాలపై టాస్క్ ఫోర్స్ ఆకస్మిక దాడి



**గుంటూరు ఆగస్టు: 4 (మనం న్యూస్ ప్రతినిధి)**: మంగళవారం ఉదయం 10:30 గంటలకు నగరంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని వీఐపీ రోడ్, కావేరినగర్,3వ లైన్లో ఉన్న ఖాళీ ప్రదేశంలో కోడి పందాలు నిర్వహిస్తున్నట్లు స్పెషల్ బ్రాంచ్ నగరంపాలెం మరియు టాస్క్ ఫోర్స్ సిబ్బందికి విశ్వసనీయ సమాచారం అందింది.ఈ సమాచారాన్న డి.ఎస్.పి కి తెలియజేసి, టాస్క్ ఫోర్స్ సీఐ-2 ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని ఆకస్మికంగా దాడి నిర్వహించారు.పోలీసులను గమనించిన నిర్వాహకులు, పాల్గొన్న వ్యక్తులు అక్కడి నుంచి పరారయ్యారు.ఘటన స్థలంలో నుంచి 2 పందెం పుంజులు,4 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని,తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం నగరంపాలెం పోలీస్ స్టేషన్కు అప్పగించారు.గుంటూరు జిల్లా పోలీసులు కోడి పందాలు, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై నిరంతరం ప్రత్యేక నిఘా కొనసాగిస్తూ, ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బిడ్డకుఅమ్మపాలు అమృతం

- సంక్షేమ శాఖ సహాయకురాలు పాపినేని సూర్య కళ



**పామర్రు ఆగస్టు 4( మనం న్యూస్ )**:నేటి ఆధునిక సమాజంలో రోజు రోజుకూ బిడ్డకు అమ్మపాలు దూరం అవుతున్నాయని, ఈ కారణంగానే శిశువులు చిన్నతనంలోనే అనేక రుగ్మతల బారిన పడుతున్నారని కురుమద్దాలి సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ పాపినేని సూర్య కళ దుర్గాదేవి అన్నారు. మంగళవారం పామర్రు మండల పరిధిలోని కురుమద్దాలి గ్రామ సచివాలయం వద్ద గల అంగన్వాడీ కేంద్రంలో జరిగినతల్లిపాల వారోత్సవాలలో ఆమె పాల్గొని గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సూర్య కళ మాట్లాడుతూ, పిల్లలకు పాలివ్వడం వల్ల అందం కోల్పోతామన్న అపోహలు చాలామందిలోఉన్నాయన్నారు.ఈ విషసంస్కృతిని పట్టణాల నుంచి పల్లెలకు ఎగ బాకిందని ఆందోళన వ్యక్తా చేశారు.శిశువుకు సరిపడా పోషక పదార్థాలు, కాల్షియం, మాంసకృత్తులు, విటమిన్లు, ఐరన్ వంటి పలు పోషకాలు ఉన్న ముర్రుపాలు నేటి తరం శిశువులు నోచుకోవడం లేదన్నారు.పనిఒత్తిడి, ఉద్యోగం, సంపాదన, రోజు రోజుకు మారుతున్న జీవన శైలి కారణాలతో నేటితరం తల్లులు డబ్బా పాలను ఆశ్రయి స్తున్నారు. ఈ విధానానికి చెక్ పెట్ట డానికి ప్రభుత్వం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఆగస్టు1 నుంచి7వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. మహిళా సంరక్షణ కార్యదర్శి కె.ఉదయలక్ష్మి మాట్లాడుతూ,తల్లిపాల ప్రాముఖ్యతను ఇంటింటికి తిరిగి వివరించాలని అంగనవాడి కార్యకర్తలకు సూచించారు.కార్యక్రమం లో అంగన్వాడీ కేంద్రం నిర్వహకురాలు, ఆరోగ్య కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

# నగరంలోని పలు ప్రాంతాల్లో ఉన్న జిఎంసి ఖాళీ స్థలాలను పరిశీలించి, అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు తగు ఆదేశాలు జారీ చేసిన నగర కమిషనర్



**గుంటూరు నగరపాలక సంస్థ ఆగస్టు 4 (మనం న్యూస్ ప్రతినిధి)**: గుంటూరు నగరపాలక సంస్థ ఖాళీ స్థలాలను పిల్లలు ఆడుకోవడానికి వీలుగా, ప్రత్యేక 'స్పోరట్స్ థీమ్' పార్కులుగా అభివృద్ధి చేయనున్నట్లు నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ తెలిపారు. మంగళవారం ఉద్యోగనగర్, వేణుగోపాల్ నగర్, మధురా నగర్, బాపయ్య నగర్, ఇన్నర్ రింగ్ రోడ్ తదితర ప్రాంతాల్లో జిఎంసి ఖాళీ స్థలాలను పరిశీలించి, అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో పిల్లలు ఎక్కువగా డిజిటల్ పరికరాలకే పరిమితమవుతున్నారని, వారి శారీరక దారుఢ్యానికి మరియు మానసిక వికాసానికి ఆట స్థలాలు, క్రీడలు ఎంతగానో అవసరమని పేర్కొన్నారు. పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు,వివిధ క్రీడల్లో నైపుణ్యాన్ని పెంచుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. వినియోగంలో లేని నగరపాలక సంస్థ స్థలాలను ప్రజలకు మరియు పిల్లలకు ఉపయోగపడేలా సుందరీకరించి,ఒక్కో పార్క్ ఒక్కో థీమ్ తో అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునేలా అభివృద్ధి చేస్తామన్నారు. ఇప్పటికే ఆయా స్థలాల గుర్తింపు పూర్తయిందని, ఎక్కడైనా ఆక్రమణలు ఉంటే వాటిని తొలగించి, బౌండరీలు ఫిక్స్ చేసి,ఇంజినీరింగ్ అధికారులకు అప్పగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం నివాసాలకు దూరంగా ఉన్న స్థలాలకు ఫెన్సింగ్ చేసి మొక్కలు నాటి, జిఎంసి బోర్డ్ లు ఏర్పాటు చేయాలన్నారు. పర్యటనలో డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, ఎస్ఈ సుందర్రామిరెడ్డి, డిసిపి సూరజ్ కుమార్, ఈఈ వేణుగోపాల్, ఏసిపీ రెహ్మాన్, డిఈఈ శ్రీనివాస్, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సోనీ నుంచి 115 అంగుళాల సరికొత్త ట్రూ ఆర్జీబీ టెలివిజన్




**గాంధీనగర్ ఆగస్టు 4 మనం న్యూస్**: దేశీయ వినియోగదారులకు అత్యాధునిక సాంకేతికత తో కూడిన థియేటర్ స్థాయి వినోదాన్ని అందించేందుకు సోనీ ఇండియా 115 అంగుళాల సరికొత్త బ్రావియా 9ఐఈ ట్రూ ఆర్జీబీ టెలివిజన్ను విడుదల చేసింది. సోనీ ఇప్పటివరకు రూపొందించిన బ్రావియా టెలివిజన్లలో ఇదే అతిపెద్ద మోడల్. సంస్థ అభివృద్ధి చేసిన ప్రత్యేక ఆర్జీబీ బ్యాక్లైట్ మాస్టర్ డ్రైవ్ ప్రో సాంకేతికతతో ఈ టెలివిజన్ మరింత సహజమైన రంగులు, అద్భుతమైన కాంట్రాస్ట్, అత్యున్నత స్థాయి చిత్ర నాణ్యతను అందిస్తుందని సంస్థ వెల్లడించింది. ఈ సందర్భంగా ప్రముఖ సినీ దర్శకుడు, సోనీ బ్రావియా బ్రాండ్ అంబాసిడర్ ఎస్.ఎస్. రాజమౌళితో కలిసి కొత్త టెలివిజన్ను ఆవిష్కరించింది. సినిమా ఇంటికే వస్తోంది అనే తమ లక్ష్యానికి అనుగుణంగా థియేటర్లో లభించే అనుభూతిని ప్రతి ఇంటికీ తీసుకురావడమే తమ ఉద్దేశమని సోనీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సునీల్ నయ్యర్ తెలిపారు. కొత్త 115 అంగుళాల బ్రావియా 9ఐఐలో 12 స్పీకర్లతో కూడిన అత్యాధునిక ధ్వని వ్యవస్థ, గూగుల్ టీవీ వేదిక, భవిష్యత్తులో కృత్రిమ మేధ ఆధారిత జెమిని సదుపాయం వంటి ఆధునిక ఫీచర్లు అందుబాటులో ఉంటాయి. ప్రస్తుతం సోనీ ట్రూ ఆర్జీబీ బ్రావియా టెలివిజన్లు 55 అంగుళాల నుంచి 115 అంగుళాల వరకు వివిధ పరిమాణాల్లో లభిస్తున్నాయి. ఈ టెలివిజన్లు దేశవ్యాప్తంగా సోనీ సెంటర్లు, సోనీ ప్రత్యేక విక్రయ కేంద్రాలు, ప్రముఖ ఎలక్ట్రానిక్ షోరూమ్లు, ఈ-వాణిజ్య వేదికల ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉంటాయని సంస్థ తెలిపింది.

## ప్రజలకు సంక్షేమ పథకాలుఅందించటమే కూటమి ప్రభుత్వం యొక్క ధ్యేయం

- **ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో ప్రజల నుండి విశేష స్పందన**
- **వెంకట్రావు,సుందరరావు యాదవ్, బాపిరెడ్డి**



**తాడేపల్లి, ఆగస్ట్ 4, మనం న్యూస్:** ప్రజలకు సంక్షేమ పథకాలు అందించటమే కూటమి ప్రభుత్వం యొక్క ధ్యేయ మని టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులువల్లభనేని వెంకట్రావు,రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిదిదానబోయి న సుందరరావు యాదవ్, టీడీపీ సీనియర్నాయకులు కళ్ళం బాపిరెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం తాడేపల్లి టీడీపీ కార్యాల యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్రావు, సుందరరావుయాదవ్, బాపిరెడ్డి మాట్లాడుతూ మంగళగిరిలో మంత్రి నారా లోకేష్ అంటే ఒక బ్రాండ్ అని అన్నారు. ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం నేటికీ ఆరువేల పైచిలుకు ఇళ్లకు వెళ్లడం జరిగిందని అన్నారు. ప్రజల నుండి విశేష స్పందన లభించిందని అన్నారు. మంగళగిరిలో మంత్రి నారా లోకేష్ వచ్చిన తరువాత అభివృద్ధి పరుగులు తీస్తుందని అన్నారు. గత ప్రభుత్వంలో చాలా ఇబ్బందులు పడ్డామని ప్రజలు అంటున్నారని అన్నారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అందిస్తుం దని అన్నారు. తల్లికి వంద నం పథకం, మహిళలకు, వికలాంగులకు ఉచిత బస్సు సౌకర్యం వంటి సంక్షేమ పథకాలు అందిస్తు న్నారని అన్నారు. మంత్రి నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లిలో కమ్యూనిటీ హాల్స్, నిర్మించ డం స్మశాన వాటికల అభివృద్ధి చేయడం వంటి అనేక అభివృద్ధి పనులు చేస్తున్నారని .తాడేపల్లి లో సీఎంఆర్ఎఫ్, గాని ఎల్ ఓ సి చెక్కులు గాని 400 ఇవ్వడం జరిగిందని అన్నారు. మంత్రి నారా లోకేష్ ప్రతి ఇంటికి పెద్ద కొడుకు అయ్యారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో మంత్రి నారా లోకేష్ ను లక్ష ఓట్లకు పైగా మెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్నంగి సంజీవరెడ్డి, తాడిబోయిన భాస్కర్, ఇట్టా భాస్కర్,చింకా శ్రీను, బెజ్జం బాబురావు,బెజ్జంరామకృష్ణా రావు బుర్రముక్కు వెంకటరెడ్డి ,కొర్రపాటి రమణ, మేకల సాంబయ్య, మేకల శివశంకర్,గండికోట నరసిం హారావు, తదితరులు పాల్గొ న్నారు.

## వివక్షకు తావులేకుండా అర్హులందరికీ సంక్షేమం

- **ప్రతి ఇంటికి అభివృద్ధి ఫలాలు చేరుస్తున్న కూటమి ప్రభుత్వం**
- **ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



**గుంటూరు పశ్చిమ ఆగస్టు: 4 (మనం న్యూస్ ప్రతినిధి):** రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం రెండేళ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసేందుకు నిర్వహిస్తున్న ఇంటింటికి కూటమి ప్రభుత్వం సంక్షేమ విజయాలు కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 33వ డివిజన్ పండరిపురంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల వివరాలతో కూడిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రవ్యాప్తంగా మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. గతంలో కనీసం ఇంటి ముందు సరైన రహదారి కూడా లేని ప్రాంతాల్లో నేడు మెరుగైన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు,తాగునీటి సౌకర్యాలు, విద్యుత్ దీపాలు వంటి మౌలిక వసతులు కల్పిస్తూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.గత ప్రభుత్వాల మాదిరిగా పార్టీలు, వర్గాలు, రాజకీయ అనుబంధాల ఆధారంగా కాకుండా ప్రతి ఒక్కరినీ సమానంగా చూస్తూ పారదర్శక పాలన అందిస్తున్నామని పేర్కొన్నారు .ప్రజలందరూ సమానమే అన్న సంకల్పంతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ఎక్కడా వివక్షకు తావులేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్రంలో ఉద్యోగ అవకాశాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ వివిధ ప్రాంతాల్లో జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామని, ప్రజల ఆరోగ్య రక్షణ కోసం మెగా హెల్త్ క్యాంపులు కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. తల్లికి వందనం', పెన్షన్ల పెంపు, దీపం వంటి సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆర్థిక భారం పెరిగినప్పటికీ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంద న్నారు. ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతున్నామని, రాష్ట్రంలో ఎక్కడ చూసినా అభివృద్ధి కార్యక్రమాలు కనిపిస్తున్నాయని తెలిపారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరిస్తున్నప్పుడు ప్రజలు సానుకూలంగా స్పందిస్తూ, తమ విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రేషన్ పంపిణీ నుంచి ముఖ్యమంత్రి సహాయనిధి వరకు ప్రతి విషయంలోనూ పారదర్శక విధానాన్ని అనుసరిస్తున్నామని, పార్టీతో సంబంధం లేకుండా ప్రజలందరికీ ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఇదే కారణంగా అన్ని వర్గాల ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఆదరిస్తున్నారని చెప్పారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా దూసుకుపోతోందని ఎమ్మెల్యే తెలిపారు. స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధన దిశగా ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తోందని, రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

## ప్రభుత్వ భూములలో ఏళ్ల తరబడి నివాసముంటున్న పేదలకు త్వరితగతిన హక్కు పట్టాలు అందేలా పక్కా నివేదికలు సిద్ధం చేయడంలో జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు

**గుంటూరు నగరపాలక సంస్థ ఆగస్టు: 4 (మనం న్యూస్ ప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జారీ చేసిన జీఓ ఎం.ఎస్. నం. 30 ప్రకారం అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో నివాస గహాలు ఏర్పాటు చేసుకున్న పేదలకు నిబంధనల ప్రకారం త్వరితగతిన క్రమబద్ధీకరణ చేయడానికి వేగవంతంగా చర్యలు తీసుకోవాలని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్లో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవతో కలిసి ఆయన ఒక ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని అడవితక్కెళ్ళపాడు,చౌడవరం మరియు ప్రగతి నగర్ ప్రాంతాల్లో జరుగుతున్న సర్వే వేగవంతం చేయాలని రెవెన్యూ సెక్రెటరీలు, ప్లానింగ్ కార్యదర్శులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఏర్పాటు చేసిన 35 బందాల్లోని రెవెన్యూ మరియు ప్లానింగ్ కార్యదర్శులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ సర్వే ప్రక్రియలో లోపాలు లేకుండా పక్కా సమాచారంతో రికార్డ్ చేయాలన్నారు. నిర్దేశిత చట్టం నిబంధనల ప్రకారం అభ్యంతరం లేని ప్రభుత్వ భూములలో ఏళ్ల తరబడి నివాసముంటున్న పేదలకు త్వరితగతిన హక్కు పట్టాలు అందేలా పక్కా నివేదికలు సిద్ధం చేయడంలో జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. సమావేశంలో అదనపు కమిషనర్ ఐ.కిషోర్, సిటి ప్లానర్ డి.రాంబాబు, తహశీల్దార్లు సుభానీ, కిరణ్ కుమార్, సర్వేయర్లు లక్ష్మీనారాయణ, సుభానీ తదితరులు పాల్గొన్నారు.






## చిన్నారుల చిరునవ్వుకు శ్రీదంత్ భరోసా

- **లక్ష మంది విద్యార్థుల దంత ఆరోగ్యానికి మరో ముందడుగు**
- **ఉచిత పరీక్షలు, వైద్య సేవలు అభినందనీయం**
- **జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్**

**విజయవాడ,ఆగస్టు,04,(మనం ప్రతినిధి):** చిన్నారుల నవ్వు నిండుగా.. దంత ఆరోగ్యం మెండుగా ఉండాలనే సంకల్పంతో పాఠశాల విద్యార్థులకు డా. శ్రీధర్ ఓరల్ హెల్త్ ఫౌండేషన్ అందిస్తున్న ఉచిత దంత ఆరోగ్యం, వైద్య సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ అన్నారు. మంగళవారం నగరంలోని పటమట కొమ్మా సీతారామయ్య జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో డా. శ్రీధర్ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీదంత్ స్కూల్ డెంటల్ హెల్త్ కార్యక్రమాన్ని కలెక్టర్ లక్ష్మీశ, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ప్రారంభించారు. ఇప్పటివరకు ఫౌండేషన్ ద్వారా 12 లక్షల మందికిపైగా పాఠశాల విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు నిర్వహించినట్లు డా. అరుమళ్ల శ్రీధర్రెడ్డి వివరించారు. ఇప్పుడు మరో ముందడుగుగా లక్ష మంది పిల్లల దంత ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా రూపొందించిన కార్యక్రమం గురించి ఇటీవల ముఖ్యమంత్రికి వివరించినట్లు తెలిపారు. కార్యక్రమం సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు దంత ఆరోగ్యం ఎంతో కీలకమని.. దంత సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స అందించడం వల్ల భవిష్యత్తులో తీవ్రమైన ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులకు ఉచితంగా దంత పరీక్షలు, అవసరమైన వైద్య సేవలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఆరోగ్య ఆంధ్ర సాకారంలో డా. శ్రీధర్ ఓరల్ హెల్త్ ఫౌండేషన్ అందిస్తున్న భాగస్వామ్యం స్ఫూర్తిదాయక మన్నారు. ఆరోగ్యవంతమైన చిరునవ్వుతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని కలెక్టర్ అన్నారు. శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ సామాజిక సేవా దృక్పథంతో చిన్నారుల ఆరోగ్య సంరక్షణకు డా. శ్రీధర్ ఓరల్ హెల్త్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. లక్ష మంది విద్యార్థుల దంత ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యవంతమైన దంతాలతో, అందమైన చిరునవ్వుతో ఎదగాలని ఆకాంక్షిస్తూ, తల్లిదండ్రులు కూడా పిల్లల దంత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ సూచించారు. కార్యక్రమంలో డీఈవో ఎల్.చంద్రకళ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# గాంధేయ విలువలు, త్యాగం, ప్రజాసేవకు చిరస్మరణీయ ప్రతీక స్వర్గీయ మండలి వెంకట కష్ణారావు



▸▸ స్వర్గీయ మండలి వెంకట కష్ణారావు జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. జి.లక్ష్మీశ

**విజయవాడ,ఆగస్టు,04,(మనం న్యూస్)**ః ఆదర్శమూర్తి, స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజానాయకుడు, మాజీ మంత్రి స్వర్గీయ మండలి వెంకట కష్ణారావు జయంతి సందర్భంగా విజయవాడ కలెక్టరేట్ పీజిఆర్ఎస్ సమావేశ మందిరం నందు మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ, గాంధేయ విలువలు, పెంచుతున్నాయి నిరాడంబర జీవనం, నిస్వార్థ సేవ, నిజాయితీ, చిత్తశుద్ధితో ప్రజల హదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు స్వర్గీయ మండలి వెంకట కష్ణారావు అని కొనియాడారు. సమాజ సేవనే జీవిత ధ్యేయంగా ఎంచుకుని ప్రతి ప్రజా పదవిని సేవకు వేదికగా మలిచిన అరుదైన నాయకుడని పేర్కొన్నారు. స్వాతంత్ర్యోద్యమంలో చురుకుగా పాల్గొని లాఠీదెబ్బలు, అరెస్టులను ధైర్యంగా ఎదుర్కొన్న ఆయన, వినోబా భావే భూదానోద్యమం స్ఫూర్తితో స్వాతంత్ర్య సమరయోధుడిగా పొందిన ఐదు ఎకరాల భూమిని పేదలకు దానం చేసి మానవతా ద కృథాన్ని చాటారని తెలిపారు. జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా యువతలో జాతీయ చైతన్యాన్ని పెంపొందించడంలో, రైతుల సంక్షేమం కోసం కషి చేయడంలో, దివిసీమ ప్రాంతంలో వేలాది ఎకరాల బంజరు భూములను పేదలకు పంపిణీ చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. లోక్సభ సభ్యుడిగా, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడిగా, పంచాయతీ సమితి అధ్యక్షుడిగా ప్రజా సంక్షేమానికి విశేష సేవలందించారని తెలిపారు. రాష్ట్ర మంత్రిగా సాంఘిక సంక్షేమ, మత్స్యశాఖల్లో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అనేక సంస్కరణలు అమలు చేశారని, విద్యా-సాంస్క తిక శాఖ మంత్రిగా విద్యారంగ అభివద్ధికి కషి చేయడంతో పాటు నాగార్జున, కాకతీయ విశ్వవిద్యాలయాల ఏర్పాటుకు విశేషంగా తోడ్పడ్డారని పేర్కొన్నారు. ప్రపంచ తెలుగు మహాసభలను విజయవంతంగా నిర్వహించి తెలుగు భాష, సంస్క తికి ప్రపంచవ్యాప్తంగా విశిష్ట గుర్తింపు తీసుకువచ్చారని, 1977 దివిసీమ ఉప్పెన అనంతరం సహాయ, పునరావాస కార్యక్రమాలను సమర్థవంతంగా సమన్వయం చేసి వేలాది బాధిత కుటుంబాలకు అండగా నిలిచారని తెలిపారు. గాంధీ క్షేత్రం ద్వారా విద్య, సేవా, ఉపాధి కార్యక్రమాలను విస్తరించి వేలాది కుటుంబాలకు చేయూతనందించారని, మారిషస్, మలేషియా, యునైటెడ్ కింగ్డమ్, అమెరికా తదితర దేశాల్లో పర్యటించి ప్రవాస తెలుగు సమాజాన్ని ఏకతాటిపైకి తీసుకురావడంలో విశేష కషి చేశారని కొనియాడారు. ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణలో ఆయన పోషించిన విశిష్ట పాత్రకు గుర్తింపుగా 'తెలుగు దాత'గా ప్రశంసలు అందుకున్నారని గుర్తు చేశారు. నిరాడంబరత, క్రమశిక్షణ, త్యాగం, సేవాతత్పరత, గాంధేయ ఆదర్శాలకు ప్రతిరూపమైన మండలి వెంకట కష్ణారావు జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాలు, విలువలు సమాజానికి చిరకాలం మార్గదర్శకంగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎం.లక్ష్మీ నరసింహ, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొని స్వర్గీయ మండలం వెంకట్ కష్ణారావుకు ఘనంగా నివాళులర్పించారు.

# స్పాటిఫై ప్రీమియంతో వి సరికొత్త ప్రీపెయిడ్ ప్లాన్లు




**గాంధీనగర్ ఆగస్టు 4 మనం న్యూస్:** ప్రముఖ టెలికాం సంస్థ వి స్పాటిఫై ప్రీమియం సబ్స్క్రిప్షన్తో కూడిన మూడు కొత్త ప్రీపెయిడ్ రీఛార్జ్ ప్లాన్లను ప్రకటించింది. అదనపు రుసుము లేకుండా ప్రీమియం సంగీత సేవలను అందించే ఈ ప్లాన్లు ముఖ్యంగా డిజిటల్ సేవలను అధికంగా వినియోగించే యువతను దృష్టిలో పెట్టుకుని రూపొందించినట్లు సంస్థ తెలిపింది. రూ.435 ఫ్లాగ్షిప్ వి నాన్స్టాప్ హీరో ప్లాన్లో 28 రోజుల చెల్లుబాటుతో అపరిమిత 4జీ/5జీ డేటా, అపరిమిత కాల్స్, రోజుకు 100 ఎస్ఎంఎస్లు, జియోహాట్స్టార్ (మొబైల్)తో పాటు స్పాటిఫై ప్రీమియం లభిస్తుంది. రూ.250 ప్లాన్లో 2 జీబీ డేటా, అపరిమిత కాల్స్, 300 ఎస్ఎంఎస్లు, స్పాటిఫై ప్రీమియం అందించనున్నారు. అదనంగా రూ.230 టాప్అప్ ప్యాక్లో 30 జీబీ హైస్పీడ్ డేటాతో పాటు స్పాటిఫై ప్రీమియం, జియోహాట్స్టార్, జీ5, సోనీలివ్, ఫ్యాన్కోడ్, లయన్స్గేట్ ప్లే సహా 20కిపైగా ఓటీటీ వేదికల సేవలు అందుబాటులో ఉంటాయి. ఈ ప్రయోజనాలను పొందేందుకు వినియోగదారులు సంబంధిత ప్లాన్తో రీఛార్జ్ చేసి, వియాప్లోని 'క్లెయిమ్ బెనిఫిట్స్' విభాగం ద్వారా స్పాటిఫై ప్రీమియంను యాక్టివేట్ చేసుకోవచ్చు. ఈ కొత్త ఆఫర్లతో సంగీతం, వినోదం, డేటా సేవలను ఒకే రీఛార్జ్లో అత్యంత పొదుపుగా అందిస్తున్నామని వి పేర్కొంది.

# కానుమోలు ఈఓ ఆధ్వర్యంలో మండలి వెంకట కృష్ణారావు 101 వ జయంతి వేడుకలు

▸▸ మండలి వెంకట కృష్ణారావు సేవలు చిరస్మరణీయం

▸▸ బొమ్మసాని సుభాష్

**హనుమాన్ జంక్షన్: ఆగస్ట్ 04 ( మనం న్యూస్ )**ః దివిసీమ గాంధీ గా ప్రసిద్ధి గాంచిన మండలి వెంకటకృష్ణారావు దివిసీమ ప్రాంత అభివృద్ధికి విశేష కృషి చేశారని కానుమోలు పంచాయతీ కార్యదర్శి బొమ్మసాని సుభాష్ కుమార్ అన్నారు.దివిసీమ గాంధీ,ఉమ్మడి రాష్ట్ర మంత్రి గా స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు 101వ జయంతి వేడుకలను బాపులపాడు మండలం కానువోలు పంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఈవో సుభాష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పంచాయతీ సిబ్బంది, సచివాలయం ఉద్యోగులతో కలిసి మండలి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఈవో సుభాష్ కుమార్ మాట్లాడుతూ భాష కోసం జాతి కోసం జీవించిన వారు అవుతారనేందుకు ప్రత్యక్ష నిదర్శనం మండలి వెంకటకృష్ణారావు జీవితం అని అన్నారు కృష్ణారావు దివిసీమకు విద్యుత్ సౌకర్యం,టెలిఫోన్ సౌకర్యం, కోడూరుకు రోడ్డు సౌకర్యం, మున్సిఫ్ కోర్టు, ఎదురుమొండి పంపింగ్ స్కీం,అవనిగడ్డలో ప్రభుత్వ ఆసుపత్రి సౌకర్యం, ప్రభుత్వ హైస్కూల్, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి విశేష కృషి చేశారన్నారు. అవనిగడ్డలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ శిక్షణ కేంద్రం ద్వారా 200 మంది ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించారని తెలిపారు.హిందీ ప్రచారక్ శిక్షణ సౌకర్యం, మత్స్యకారుల కోసం ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేశారన్నారు.విద్యా శాఖ మంత్రిగా కృష్ణారావు కీలక సంస్కరణలు ప్రవేశపెట్టారన్నారు. పరీక్షల్లో కాపీ సంస్క ృతి అరికట్టిన మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి కృష్ణారావు అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రతి ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఒకే ఒక్క విద్యాశాఖ మంత్రి మండలి అని ఈవో సుభాష్ అన్నారు. ఉపాధ్యాయ దినాన్ని గురు పూజోత్సవంగా ప్రకటించారని, ఉమ్మడి రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో కీలక సంస్కర్తగా, తెలుగు భాష అభివృద్ధికి ప్రప్రథమ ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహకునిగా, దివిసీమ ఉప్పెన అనంతరం ఏడాదిలోనే దివ్యసీమగా తీర్చిదిద్దిన మండలి కృష్ణారావు సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం అధికార భాషా సంఘానికి మండలి పేరును పెట్టడం, అధికారికంగా కృష్ణారావు జయంతి నిర్వహించడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# మిర్చి బస్తాల వరుస చోరీలకు పాల్పడుతున్న అంతర్జిల్లా ముఠా అరెస్ట్

▸▸ 10 మంది నిందితులు అరెస్ట్ - రూ.1,00,000/- నగదు, టాటా ఇంట్రా వాహనాలు, 1 టీవీఎస్ జూపిటర్ స్కూటీ, 10 మిర్చి బస్తాలు స్వాధీనం



**గుంటూరు ఆగస్టు: 4 (మనం న్యూస్ ప్రతినిధి)** గుంటూరు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ వకుల్ జిందాల్, ఐపీఎస్ ఆదేశాల మేరకు,గుంటూరు వెస్ట్ డివిజన్ డీఎస్పీ బెల్లం శ్రీనివాసరావు, పర్యవేక్షణలో,నగరంపాలెం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మునిపల్లి రాజేష్, ఆధ్వర్యంలో ఫిర్యాదుదారు బత్తుల శంకరరావు, 9 వ లైన్, హౌసింగ్ బోర్డ్, నల్లపాడు, గుంటూరు పట్టణం అనునతను గుంటూరు మిర్చి యార్డులో వ్యాపారి వద్ద మేస్త్రీగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాట్లు,ది. 30.07.2026 వ తేదీన గురజాల నుండి కొనుగోలు చేసిన 120 మిర్చి బస్తాలను ట్రాక్టర్లో గుంటూరు మిర్చి యార్డుకు తీసుకువస్తుండగా, యార్డులో రద్దీ ఎక్కువగా ఉండటంతో మధ్యాహ్నం షుమారు 02.00 గంటల సమయంలో సదరు ట్రాక్టర్ను రామిరెడ్డి నగర్ శ్మశానవాటిక ఎదురుగా నిలిపి విశ్రాంతి తీసుకుని,మిర్చి యార్డ్ లో రద్దీ తగ్గిన అనంతరం ట్రాక్టర్ ను మిర్చి యార్డు లోపలి తీసుకువెళ్లి లోడును దించుతున్న సమయంలో 38 మిర్చి బస్తాలు చోరీకి గురైనట్లు గుర్తించి నగరంపాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి, దర్యాప్తులో భాగంగా,3 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, దర్యాప్తు చేస్తున్న క్రమంలో ఎస్సై రామచంద్రారెడ్డి, కి రాబడిన విశ్వసనీయ సమాచారం మేరకు 04.08.2026 తేదీన గుంటూరు పట్టణం. కెవిపి కాలనీ, విజిపి రోడ్డులోని లాలుపురం సమీపంలోని భవానిపురం ప్లాట్స్ వద్ద ప్రత్యేక దాడి నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులను గమనించి పారిపోవడానికి ప్రయత్నించిన 10 మంది నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా,వారు సంఘటితంగా మిర్చి బస్తాల చోరీలకు పాల్పడుతున్న ముఠాకు చెందినవారని వెలుగులోకి వచ్చింది. నిందితులు తమ నాయకుడు ఆవుల గణేష్ ఆధ్వర్యంలో గుంటూరు నగరం మరియు పరిసర ప్రాంతాల్లో ట్రాక్టర్లు, లారీలలో నిల్వ ఉంచిన మిర్చి బస్తాలను లక్ష్యంగా చేసుకొని చోరీలు చేస్తున్నట్లు అంగీకరించారు. ఈ క్రమంలో 30/31.07.2026 అర్ధరాత్రి రామిరెడ్డి నగర్ శ్మశానవాటిక సమీపంలో నిలిపి ఉన్న ట్రాక్టర్ నుండి 38 మిర్చి బస్తాలను అపహరించి, వాటిని మూడు వాహనాలలో తరలించి, అనంతరం ప్రత్తిపాడు మండలం యనమదల గ్రామానికి చెందిన వ్యక్తికి రూ.1,00,000/-లకు విక్రయించినట్లు ఒప్పుకున్నారు. నిందితుల స్వచ్ఛంద ఒప్పుకోలు ఆధారంగా రూ.1,00,000/- నగదు, నేరానికి ఉపయోగించిన 3 టాటా ఇంట్రా వాహనాలు, 1 టీవీఎస్ జూపిటర్ స్కూటీస్కూటీ మరియు దొంగిలించిన వాటిలో 10 మిర్చి బస్తాలను స్వాధీనం చేసుకొని, మొత్తం 10 మంది నిందితులను అరెస్టు చేయడం జరిగింది. కేసులో ప్రధాన నిందితుడైన ఆవుల గణేష్ పరారీలో ఉండగా, అతని అరెస్టు కోసం ప్రత్యేక బృందాలు చర్యలు చేపట్టాయి.

## స్వాధీనం చేసిన ఆస్తి:

' నగదు - రూ.1,00,000/-.టాటా ఇంట్రా వాహనాలు - 03' టీవీఎస్ జూపిటర్ స్కూటీ - 01' మిర్చి బస్తాలు - 10 వి ం ర్చి బస్తాల దొంగతనం కేసును సవాలుగా తీసుకుని, సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా కేసు నమోదు అయిన కొన్ని గంటల్లోనే కేసు చేధించి, ముద్దాయిలను అరెస్ట్ చేసి, చోరి సొత్తు స్వాధీనం చేసుకొనుటలో ఉత్తమ ప్రతిభ చూపించిన నగరంపాలెం ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మునిపల్లి రాజేష్ ని, ఎస్సై ఏ. రామచంద్రా రెడ్డి,సిబ్బంది: శ్రీనివాసరావు,జాన్ సైదా, బెనర్జీ,గంగరాజులను సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, వకుల్ జిందాల్ ఐపీఎస్, ప్రత్యేకంగా అభినందించినారు. గుంటూరు జిల్లా పోలీసులు రైతులు,వ్యాపారులు మరియు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ,వ్యవసాయ ఉత్పత్తులు మరియు వ్యాపార సంబంధ వస్తువులను రాత్రి వేళల్లో భద్రత లేకుండా బహిరంగ ప్రదేశాల్లో నిల్వ చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపించిన వెంటనే డయల్-112 లేదా సమీప పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని కోరుతున్నారు.

# అమ్మవారికి బంగారు హారం విరాళం



విజయవాడ, ఇంద్రకీలాద్రిఆగస్టు 4( మనం న్యూస్): కర్నూలు జిల్లా రామచంద్రారెడ్డి నగర్కు చెందిన వెంకటేశ్వరరావు-రాజేశ్వరి దంపతులు శ్రీ అమ్మవారికి సుమారు రూ.3.88 లక్షల విలువైన బంగారు హారాన్ని భక్తిశ్రద్ధలతో విరాళంగా సమర్పించారు. ఆలయ పర్యవేక్షకులు, అర్చకుల సమక్షంలో దంపతులు హారాన్ని అందజేశారు. అనంతరం ఆలయ అధికారులు దాతలకు అధికారిక రసీదు అందించి, శ్రీ అమ్మవారి దర్శనం, ఆశీర్వచనం కల్పించి ప్రసాదాలను అందజేశారు.

# పిల్లల హక్కుల పరిరక్షణకు అధికారులు కృషి చేయాలి


**రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు వి. గాంధీ బాబు**

మచిలీపట్నం: ఆగస్టు 04,(మనం న్యూస్)ః పిల్లల హక్కుల పరిరక్షణకు అధికారులు అంకితభావంతో పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు వి. గాంధీ బాబు ఆదేశించారు.జిల్లా పర్యటనలో భాగంగా ఆయన రెండో రోజు మంగళవారం మచిలీపట్నం డివిజన్ పరిధిలోని కాలేఖన్పేట, రుద్రవరం, మచిలీపట్నం, భైరగీపాలెం తదితర ప్రాంతాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ఎంపీయూపీ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ హాస్టళ్లు, చైల్ కేర్ ఇన్స్టిట్యూషన్లను ఆయన విస్తృతంగా సందర్శించి అక్కడి పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న విద్య, వసతి, పోషకాహారం, తాగునీరు, పారిశుద్ధ్యం, మరుగుదొడ్ల నిర్వహణ, భద్రతా చర్యలు, పరిశుభ్రత, హాజరు నమోదు, మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలును పరిశీలించారు. హాస్టళ్లలో నాణ్యమైన ఆహారం, స్వచ్ఛమైన తాగునీరు, పరిశుభ్రమైన వాతావరణం, భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిల్లల పట్ల సానుభూతితో వ్యవహరిస్తూ వారి విద్యాభివృద్ధి, ఆరోగ్య సంరక్షణ, మానసిక వికాసంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. పిల్లల సంక్షేమానికి సంబంధించిన ప్రతి అంశంలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలయ్యేలా నిరంతరం పర్యవేక్షించాలని పేర్కొన్నారు.ఈ తనిఖీల్లో జిల్లా బాలల పరిరక్షణ అధికారి కిషోర్, ప్రొటెక్షన్ ఆఫీసర్ మధుబాబు, చైల్ హెల్ప్లైన్ కోఆర్డినేటర్ నాగరాజు, సంబంధిత సీడీపీవోలు, సూపర్వైజర్లు, రెవెన్యూ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంక్షేమ వసతి గృహాల వార్డెన్లు, సిబ్బంది పాల్గొన్నారు.





# జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లకు మహర్దశ






**విద్య.. వసతి.. వికాసం కార్యక్రమానికి శ్రీకారం**

**జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ప్రత్యేక చొరవతో సంక్షేమ హాస్టళ్ల సమగ్ర ఆధునీకరణ**

నెల్లూరు,ఆగస్టు,4,(మనం ప్రతినిధి): విద్యార్థులకు ఇంటికి దూరంగా ఉన్నా ఇంటి వాతావరణాన్ని కల్పించాలనే లక్ష్యంతో, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ప్రత్యేక చొరవతో 'విద్య వసతి వికాసం' అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, గిరిజన, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతులను సమగ్రంగా అభివృద్ధి చేసి, విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన, ఆధునిక వసతి కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. దీంతో జిల్లాలోని సంక్షేమ హాస్టళ్ల రూపురేఖలు పూర్తిగా మారనున్నాయి.మంగళవారం ఉదయం తిక్కన ప్రాంగణంలో ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ హిమాన్షు శుక్లా లాంఛనంగా ప్రారంభించారు. జిల్లాలోని 155 సంక్షేమ హాస్టళ్లలో చదువుతున్న 19,069 మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరేలా రూ.34.80 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టును రూపొందించారు. ఇందులో రూ.20.35 కోట్లు (58 శాతం) మౌలిక వసతుల మరమ్మతులకు, రూ.14.45 కోట్లు (42 శాతం) ఫర్నిచర్, పరికరాలు, ఆధునిక సౌకర్యాల ఏర్పాటుకు కేటాయించారు .ప్రాజెక్టులో భాగంగా పాత భవనాల మరమ్మతులు, పైకప్పుల పునరుద్ధరణ, ఫ్లోరింగ్, పెయింటింగ్, తలుపులు, కిటికీలు, ప్రహరీ గోడలు, మరుగుదొడ్ల అభివృద్ధి, తాగునీటి సౌకర్యాలు, బోర్వెల్లు, సింటెక్స్ ట్యాంకులు, ఆర్వో ప్లాంట్లు, వర్షపు నీటి సంరక్షణ, విద్యుత్ వైరింగ్ ఆధునీకరణ, సీలింగ్ ఫ్యాన్లు, లైటింగ్, సోలార్ లైట్లు తదితర పనులు చేపట్టనున్నారు. అదే విధంగా హాస్టళ్లలో విద్యార్థుల నిత్యావసరాలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించనున్నారు. సానిటరీ న్యాప్కిన్ ఇన్సినిరేటర్లు, సోలార్ గీజర్లు, వాషింగ్ మెషీన్లు, కంప్యూటర్లు, స్మార్ట్ టీవీలు, స్మార్ట్ ఫోన్లు, ఇన్వర్టర్లు, స్టీల్, అల్యూమినియం వంట పాత్రలు, నిల్వ ర్యాకులు, గ్రైండర్లు, మిక్సీలు, గ్యాస్ స్టౌలు, కుక్కర్లు, కుర్చీలు, టేబుళ్లు, ఎయిర్టైట్ కంటైనర్లు, డస్ట్బిన్లు, అద్దాలు, మగ్గులు, లైబ్రరీ పుస్తకాలు, బెడ్షీట్లు, ట్రంక్ బాక్సులు, క్రీడా సామగ్రి వంటి ఆధునిక సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురానున్నారు. జిల్లాలోని సామాజిక సంక్షేమ, బీసీ సంక్షేమ, గిరిజన సంక్షేమ, ఏపీఎస్డబ్ల్యూఆర్ఈఐ గురుకులాలు, మైనారిటీ సంక్షేమ శాఖల పరిధిలోని హాస్టళ్లన్నీ ఈ ప్రాజెక్టు పరిధిలోకి వస్తాయి. విద్యార్థుల సంఖ్య, హాస్టళ్ల అవసరాలను పరిగణనలోకి తీసుకుని నిధుల కేటాయింపు చేపట్టారు. ప్రాజెక్టును ఐదు దశల్లో అమలు చేయనున్నారు. ముందుగా పరిపాలనా అనుమతులు, నిధుల మంజూరు, సంస్థల వారీగా పనుల కేటాయింపు, అనంతరం భవనాల మరమ్మతులు, నీటి సరఫరా, పారిశుద్ధ్యం, విద్యుత్ పనులు, పరికరాల కొనుగోలు, పంపిణీ, చివరగా నాణ్యత తనిఖీలు నిర్వహించి పూర్తి స్థాయిలో అమలు చేస్తారు. జిల్లా కలెక్టర్ ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ కార్యక్రమం కొనసాగుతుంది. జిల్లా బీసీ సంక్షేమ మరియు సాధికారత అధికారి నోడల్ అధికారిగా వ్యవహరించగా, ఏపీఈడబ్ల్యూఐడీసీ ఇంజినీరింగ్ విభాగం నిర్మాణ పనుల అమలు, నాణ్యత పర్యవేక్షణ చేపడుతుంది. ప్రతి హాస్టల్లో భౌతిక, ఆర్థిక పురోగతిని నిరంతరం సమీక్షిస్తూ, అవసరమైతే థర్డ్ పార్టీ తనిఖీలు కూడా నిర్వహించనున్నారు. 'ప్రతి విద్యార్థికి సురక్షితమైన, గౌరవప్రదమైన, నాణ్యమైన వసతి కల్పించడమే విద్య వసతి వికాసం కార్యక్రమం లక్ష్యం. మౌలిక వసతుల కొరత వల్ల ఏ విద్యార్థి వెనుకబడకూడదన్న సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నాం' అని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పేర్కొన్నారు.

# మన బడి-మన భవిష్యత్తు పనులను వేగవంతంగా పూర్తి చేయాలి



**దశలోనూ జాప్యం లేకుండా పనులు పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ డీకే బాలాజి**

మచిలీపట్నం: ఆగస్టు 04,(మనం న్యూస్)ఃమన బడి-మన భవిష్యత్తు కార్యక్రమం కింద ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణం, తాగునీటి సౌకర్యాల కల్పన, మేజర్, మైనర్ మరమ్మతు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని తన ఛాంబర్లో విద్యాశాఖ, సమగ్ర శిక్ష, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా (ఆర్డబ్ల్యూఎస్) తదితర శాఖల అధికారులతో మన బడి-మన భవిష్యత్తు కార్యక్రమానికి సంబంధించిన పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన బడి-మన భవిష్యత్తు పనుల్లో ప్రతి దశలోనూ వేగంగా చర్యలు తీసుకుంటేనే జిల్లా రాష్ట్రంలో ముందంజలో ఉంటుందని తెలిపారు. ఏ దశలోనూ జాప్యం జరగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న రివాల్వింగ్ ఫండ్ను పూర్తిస్థాయిలో వినియోగించి, ముఖ్యంగా మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలు, మేజర్, మైనర్ మరమ్మతుల వంటి అత్యవసర పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని ఆదేశించారు. పూర్తయిన పనులను సంబంధిత ఆన్లైన్ పోర్టల్లో వెంటనే క్లోజర్ చేయాలని, ఫోటోలు అప్లోడ్ చేసి స్టేజ్ కన్వర్షన్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. భౌతికంగా పూర్తయిన పనులు ఆన్లైన్లో కూడా ప్రతిబింబించేలా ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు.ఒక పాఠశాలలో నిధులు మిగిలితే అవసరాన్ని బట్టి ట్రాన్స్ఫర్ ఆఫ్ ఆబ్జెక్ట్ (టి.ఓ.) ద్వారా ఇతర పాఠశాలల్లో పెండింగ్లో ఉన్న అత్యవసర పనులు పూర్తి చేయవచ్చని పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న నిధులను పూర్తిగా వినియోగించి పనులు ముగించేలా అధికారులు కార్యాచరణ చేపట్టాలని సూచించారు.ప్రస్తుతం పాఠశాలలు నడుస్తున్న నేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులు చేపట్టాలని, అవసరమైన చోట దశలవారీగా మరమ్మతులు నిర్వహించాలని ఆదేశించారు .పేరెంట్స్ కమిటీలతో సమన్వయం కొనసాగిస్తూ పనుల్లో ఎలాంటి వివాదాలు తలెత్తకుండా మండల విద్యాశాఖ అధికారులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సూచించారు. అవసరమైతే స్థానిక ప్రజాప్రతినిధులతో కూడా చర్చించి సమస్యలు పరిష్కరించాలని తెలిపారు .సమావేశంలో డీఈవో యు వి సుబ్బారావు, సమగ్ర శిక్ష ఏపీసి ఆర్ కుముదిని సింగ్, పంచాయతీ రాజ్ శాఖ ఎస్ఈ రమణరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సోమశేఖర్, డిఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# కొల్లేరు వన్యప్రాణి అభయారణ్యానికి ఎకో సెన్సిటివ్ జోన్కు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి



▶▶ **జిల్లా స్థాయి సమీక్షలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజి**

**మచిలీపట్నం: ఆగస్టు 04,(మనం న్యూస్):** కొల్లేరు వన్యప్రాణి అభయారణ్యానికి ఎకో సెన్సిటివ్ జోన్ను జిల్లా పరిస్థితులు, ప్రజల జీవనోపాధి, అభివృద్ధి అవసరాలను సమన్వయం చేస్తూ శాస్త్రీయ ప్రాతిపదికన ఖరారు చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని తన ఛాంబర్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కొల్లేరు వన్యప్రాణి అభయారణ్యం పరిధిలో కృష్ణా జిల్లాలోని గుడివాడ మండలంలోని 12 గ్రామాలు, బాపులపాడు మండలంలోని 5 గ్రామాలకు ఎకో సెన్సిటివ్ జోన్ (ఈ.యస్.జెడ్) ప్రకటించే అంశంపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎకో సెన్సిటివ్ జోన్ను త్వరితగతిన ఖరారు చేయకపోతే ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం అభయారణ్యం సరిహద్దు నుంచి 10 కిలోమీటర్ల పరిధి డిఫాల్ట్ ఎకో సెన్సిటివ్ జోన్గా పరిగణించబడే అవకాశం ఉందన్నారు. కాబట్టి సంబంధిత శాఖలు సమగ్ర అధ్యయనంతో త్వరితగతిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎలూరు, భీమవరంలో రూపొందించిన ప్రతిపాదనలను కూడా పరిశీలించి అవసరమైన సూచనలు స్వీకరించాలని తెలిపారు. ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిలో అనుమతించదగిన, నియంత్రిత, నిషేధిత కార్యకలాపాలపై సమగ్ర అవగాహనతో శాఖల వారీగా తమ అభిప్రాయాలు, సూచనలు సిద్ధం చేసి తదుపరి సమావేశంలో సమర్పించాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో కొల్లేరు వన్యప్రాణి అభయారణ్య మేనేజ్మెంట్ డిఎఫ్ఓ డాక్టర్ ఏ త్రిమూర్తులు రెడ్డి, గుడివాడ ఆర్డీవో జి బాలసుబ్రమణ్యం, కృష్ణా డిఎఫ్ఓ సునీత, డిపిఓ ఎం ధనలక్ష్మి, మత్స్య శాఖాధికారి అయ్యా నాగరాజా, వ్యవసాయ శాఖ జేడి జ్యోతి రమణి, సర్వే ఏడి లక్ష్మణరావు, పశుసంవర్ధక అధికారి శ్రీనివాసరావు, పిసిబి ఈఈ శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఈఈ లోకేశ్వరావు, భూగర్భ జల శాఖ ఏడి బిందు శ్రీ, డ్రైనేజీ శాఖ ఈఈ కిరణ్ బాబు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఏపీ చెస్ క్వీన్గా విజయవాడ శర్వాణి



**విజయవాడ, తూర్పు ఆగస్టు 4( మనం న్యూస్):** విజయవాడకు చెందిన యువ చెస్ క్రీడాకారిణి సీహెచ్ శర్వాణి ఆంధ్రప్రదేశ్ జూనియర్ బాలికల చెస్ ఛాంపియన్గా అవతరించింది. విశాఖపట్నంలో ఆగస్టు 1, 2 తేదీల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఏడు రౌండ్లలో ఏడు విజయాలు నమోదు చేసి 7/7 పర్ఫెక్ట్ స్కోర్తో టైటిల్ను కైవసం చేసుకుంది. ఈ విజయంతో అక్టోబర్ 27 నుంచి నవంబర్ 4 వరకు పశ్చిమ బెంగాల్లో జరిగే జాతీయ జూనియర్ బాలికల చెస్ ఛాంపియన్షిప్లో ఆంధ్రప్రదేశ్కు ప్రాతినిధ్యం వహించే అర్హత సాధించింది.శ ర్వాణి విజయాన్ని పురస్కరించుకుని విజయవాడ న్యూ ఆర్టీసీ కాలనీలో నిర్వహించిన అభినందన సభలో తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్రావు ఆమెను ఘనంగా సన్మానించారు. రూ.5 వేల నగదు బహుమతిని అందజేసి జాతీయ పోటీల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. శర్వాణి క్రమశిక్షణ, అంకితభావం ఇతర యువ క్రీడాకారులకు ఆదర్శమని ఎమ్మెల్యే కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు వీఆర్ బొబ్బా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శర్వాణికి శిక్షణ ఇచ్చిన కోచ్లు బండారు మహాలక్ష్మి, బండి పూజితలను కూడా సన్మానించారు. చెస్ అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడాభిమానులు, తల్లిదండ్రులు పాల్గొని శర్వాణికి శుభాకాంక్షలు తెలిపారు.

# నగర పాలక సంస్థలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఇంజనీరింగ్ అధికారులు మరియు సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించిన నగర కమిషనర్



**గుంటూరు నగరపాలక సంస్థ ఆగస్టు: 4 ( మనం న్యూస్ ప్రతినిధి )**గుంటూరు నగరంలోని ప్రధాన డ్రైన్స్ లో రెండవ విడత సిల్ట్ తొలగింపు పనులు శనివారం లోపు పూర్తి చేయాలని నగర కమిషనర్ కే. మయూర్ అశోక్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం నగర పాలక సంస్థలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఇంజనీరింగ్ అధికారులు మరియు సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పూడికతీత కాంట్రాక్ట్ నిర్వహణ 90 రోజులు పాటు సదరు కాంట్రాక్టర్ దే భాధ్యత ఉండేలా నిబంధనలు పొందుపరిచినందున వారితోనే రెండో విడత పూడికతీత పనులను శనివారం లోపు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కల్వర్ట్ లు ఉన్న ప్రాంతాలలో సరిగా సిల్ట్ తొలగించుట లేదని పిర్యాదులు అందుతున్నాయని, వాటి పై ప్రత్యేక ద్రుష్టి సారించాలని, కాలువల్లో తీసిన సిల్ట్ ను వెంటనే సదరు ప్రాంతం నుండి తొలగించాలని అధికారులను ఆదేశించారు. అలాగే నగరంలో ఉన్న పాట్ హొల్స్ కు రానున్న వారం రోజుల్లో మరమ్మతులు నిర్వహించాలని, ఎక్కడా కూడా పాట్ హోల్స్ కనబడకూడదని, ఏ.ఈ లు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలన్నారు.ముఖ్యంగా ఏ.ఈ లు వారి పరిధిలో త్రాగునీటి సరఫరా పై ద్రుష్టి సారించాలని, ఎక్కడా కలుషిత నీరు సరఫరా జరగకుండా వారి పరిధిలోని ఈ.యల్.యస్.ఆర్ లలో మరియు గృహాల వద్ద నీటి శాంపిల్స్ విధిగా నూరు శాతం సేకరించాలని ఆదేశించారు.ఈ.యల్.యస్.ఆర్ లను నిర్దేశిత సమయానికి శుభ్రం చేయించాలని, అందుకు ప్రత్యేకంగా రిజిస్టర్లను నిర్వహించాలన్నారు. అలాగే వాటర్ మీటర్ రీడింగ్ తప్పకుండా తీయాలని, అవసరమైన ప్రాంతాలలో నూతన మీటర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఏఈ లను ఆదేశించారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, టెండర్ ప్రక్రియ పూర్తైనా పనులు ప్రారంభం కాని పనులను రద్దు చేయాలని, అభివృద్ధి పనులు జరిగే సమయంలో ఏ.ఈలు ప్రత్యక్షంగా పనులను పర్యవేక్షించాలన్నారు. నగరంలోని పార్కులు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, 15వ ఆర్ధిక సంఘ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులను త్వరితగతిన ప్రారంభించాలని, అందుకు అవసరమైన టెండర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. నగరంలో నూరు శాతం స్ట్రీట్ లైటింగ్ వెలగాలని, అవసరమైన ప్రాంతాలలో నూతన లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజల నుండి అందే పిర్యాదులను నిర్దేశిత సమయంలోపు పరిష్కరించాలని, సమస్య పరిష్కరించే ముందు తరువాత ఫోటోలను తప్పనిసరిగా అప్ లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో యస్.ఈ (ఇంచార్జ్) సుందర్రామి రెడ్డి, ఈఈ విష్ణు మూర్తి, డి.ఈ.ఈ లు, ఏ.ఈ లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమమే అజెండా

**విజయవాడ, ఆగస్టు 4:** కూటమి ప్రభుత్వం రెండేళ్లలోనే రాష్ట్రంలో ఊహించని స్థాయిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిందని, వాటిని ప్రజలకు వివరించేందుకే టీడీపీ డోర్-టు-డోర్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్రావు తెలిపారు.తూర్పు నియోజకవర్గంలోని 13వ డివిజన్ ఆర్టీసీ కాలనీ రామాలయం ప్రాంతంలో మంగళవారం నిర్వహించిన డోర్-టు-డోర్ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమాన్ని నూరుశాతం పూర్తి చేసిన 13వ డివిజన్కు చెందిన ఇద్దరు, 18వ డివిజన్కు చెందిన మరో ఇద్దరు పార్టీ కార్యకర్తలకు ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున నగదు బహుమతులు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, దీపం, స్త్రీశక్తి వంటి పథకాల ద్వారా ప్రజలకు నేరుగా లబ్ధి చేకూరుతోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి రూ.15 వేల చొప్పున జమ చేస్తున్నామని తెలిపారు. యువత ఉపాధి కోసం స్కిల్ సెంటర్ల ఏర్పాటు చేయడంతో పాటు రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో, ప్రధాని నరేంద్ర మోదీ ఆశీస్సులతో రాష్ట్ర అభివృద్ధి వేగంగా సాగుతోందని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి మూల్పూరి కళ్యాణి, నూతి శ్రీను, గద్దె ప్రసాద్, శొంఠి సాయి లక్ష్మి, కొర్రపాటి శ్రీను, ముమ్మనేని రాజా, కంఠంనేని మానస తదితరులు పాల్గొన్నారు.



# రూ.1.15 కోట్ల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**విజయవాడ, తూర్పు ఆగస్టు 4 (మనం న్యూస్)** ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా పేదలకు వైద్య ఖర్చుల భారం తగ్గిస్తూ కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్రావు అన్నారు. తూర్పు నియోజకవర్గంలోని 13వ డివిజన్ న్యూ ఆర్టీసీ కాలనీ రామాలయం వద్ద మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో రూ.1.15 కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పేదల వైద్య అవసరాలకు సీఎంఆర్ఎఫ్ సమర్థంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.తూర్పు నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు రూ.18 కోట్ల సీఎంఆర్ఎఫ్ సాయం అందించామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో సీఎంఆర్ఎఫ్ అమలులో నిర్లక్ష్యం కారణంగా అనేక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నాయని విమర్శించారు. ప్రస్తుతం పేదలు అప్పులపాలు కాకుండా వైద్యానికి అవసరమైన ఆర్థిక సాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి మూల్పూరి కళ్యాణి, నూతి శ్రీను, గద్దె ప్రసాద్, శొంఠి సాయి లక్ష్మి, గొరిపర్తి నామేశ్వరరావు, నందిపాటి దేవానంద్, దయాల శిరీషా గాంధీ, సుగసాని రత్నశ్రీ కృష్ణప్రసాద్, కొర్రపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 'వికసిత్ భారత్' పోస్టర్ ఆవిష్కరణ



**విజయవాడ, తూర్పు ఆగస్టు 4 (మనం న్యూస్)**: భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో 'వికసిత్ భారత్' పోస్టర్ను పార్టీ జాతీయ సహ సంఘటనా ప్రధాన కార్యదర్శి శివ ప్రకాష్ జీ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, నాగోతు రమేష్ నాయుడు, మట్టా ప్రసాద్, బీజేపీ యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో వికసిత్ భారత్ లక్ష్యాలపై పార్టీ నాయకులు తమ అభిప్రాయాలు వెల్లడించారు.

# మండలి ఆశయాలు భావితరాలకు ఆదర్శం



**విజయవాడ, సెంట్రల్ ఆగస్టు 4 (మనం న్యూస్)**: స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ మంత్రి మండలి వెంకటకృష్ణారావు ఆశయాలు, సేవా తత్వం నేటి, భావితరాలకు మార్గదర్శకమని ప్రభుత్వ విప్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వర రావు అన్నారు.తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మండలి వెంకటకృష్ణారావు శతజయంతి వేడుకల్లో ఆయన పాల్గొని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ, మండలి వెంకటకృష్ణారావు ప్రజాసేవను జీవిత ధ్యేయంగా ఎంచుకుని ప్రతి పదవికి విలువ తీసుకొచ్చిన మహనీయుడని కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, ప్రజాప్రతినిధిగా, మంత్రిగా విద్య, సాంస్కృతిక, సాంఘిక సంక్షేమం, మత్స్య, సహకార రంగాల్లో విశిష్ట సేవలు అందించారని చెప్పారు. 1975లో తొలి ప్రపంచ తెలుగు మహాసభలను విజయవంతంగా నిర్వహించి ప్రపంచవ్యాప్తంగా తెలుగువారిని ఏకం చేశారని, అనంతరం ద్వితీయ ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణలోనూ కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు.1977 దివిసీమ ఉప్పెన సమయంలో బాధితులకు అండగా నిలిచి 'దివిసీమ గాంధీ'గా ప్రజల మన్ననలు పొందారని పేర్కొన్నారు. ప్రజల కోసం రాజకీయాలను వినియోగించిన అరుదైన నాయకుడిగా మండలి వెంకటకృష్ణారావు చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, రాష్ట్ర మంత్రులు కందుల దుర్గేశ్, సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్రావు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సాహితీవేత్తలు, సాంస్కృతిక ప్రముఖులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఎల్వోసీ పత్రాల పంపిణీ



**విజయవాడ, పశ్చిమ ఆగస్టు 4 (మనం న్యూస్)**: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా నిరుపేదలకు లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్వోసీ) పత్రాలను మంజూరు చేస్తున్నట్లు విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయం తెలిపింది .ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మంగళవారం భవానీపురంలోని ఎన్డీఏ కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి నాయకులతో కలిసి లబ్ధిదారులకు ఎల్వోసీ పత్రాలను అందజేశారు.44వ డివిజన్ చెరువు సెంటర్కు చెందిన ఎ. విజయశ్రీ హెర్నియా చికిత్స కోసం మంజూరైన రూ.4 లక్షల విలువైన ఎల్వోసీని, 53వ డివిజన్కు చెందిన అల్లు దుర్గారావుకు మూత్రపిండాల చికిత్స కోసం మంజూరైన రూ.4 లక్షల ఎల్వోసీని అందించారు. వైద్య సహాయం కోసం త్వరితగతిన స్పందించి ఎల్వోసీ మంజూరు చేయించిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి బాధిత కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి), బుల్లా విజయ్కుమార్, కూటమి నాయకులు సయ్యద్ సలీం, దళావాయి భార్గవ్, నందే విజయలక్ష్మి, దుర్గాప్రసాద్, తారిక్ అజీజ్, బొమ్ము రాంబాబు, బెన్నాబత్తుల సోమేశ్వరరావు, ఏలూరి సాయి శరత్, సుజనా మిత్ర కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# విద్యార్థి సమస్యలపై ఉద్యమాలు ఉధృతం చేస్తాం: మల్లాది విష్ణు



**విజయవాడ, సెంట్రల్ ఆగస్టు 4( మనం న్యూస్)**: కూటమి ప్రభుత్వ హయాంలో విద్యా వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిందని మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆరోపించారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని సింగ్నగర్లో మంగళవారం నిర్వహించిన వైఎస్సార్సీపీ టౌన్హాల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. జేఎన్టీయూ ముట్టడి కార్యక్రమానికి ముందే ఫీజు రీయింబర్స్మెంట్, విద్యార్థుల సమస్యలపై పార్టీ పోరాటాలు చేపట్టిందని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేసే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. పవన్ కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వాన్ని సమర్థిస్తూ మాట్లాడటం యువత మనోభావాలను దెబ్బతీసిందని విమర్శించారు. ఈ నెల 6 నుంచి 9 వరకు నిరాహార దీక్షలు, 10న రాష్ట్రవ్యాప్తంగా భారీ నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వైఎస్సార్సీపీ నాయకుడు దేవినేని అవినాష్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో అమ్మఒడి, ఫీజు రీయింబర్స్మెంట్ వంటి పథకాలు నిలిచిపోయాయని ఆరోపించారు. 2029 ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.విద్యార్థి విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రవిచంద్ర, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కొరివి చైతన్య మాట్లాడుతూ డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని కోరారు. మాజీ డిప్యూటీ మేయర్ అవుతూ శైలజారెడ్డి మాట్లాడుతూ పేద కుటుంబాలకు విద్యే ప్రధాన ఆధారమని, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, సైబర్ నేరాలపై యువత అప్రమత్తంగా ఉండాలి




**▶▶ సీపీ రాజశేఖరబాబు**

**విజయవాడ సెంట్రల్, ఆగస్టు 4( మనం న్యూస్)**: డ్రగ్స్, సైబర్ నేరాల బారిన పడకుండా యువత అప్రమత్తంగా ఉండాలని ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖరబాబు ఐపీఎస్ సూచించారు .విజయవాడ గాంధీనగర్లోని హనుమంతరాయ గ్రంథాలయంలో దోనేపూడి శంకర్ అధ్యక్షతన, వెలిదండ్ల హనుమంతరావు గ్రంథాలయం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన 'డ్రగ్స్-సైబర్ క్రైమ్-యువత భవిష్యత్తు' అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఎన్టీఆర్ జిల్లా పోలీసులు చేపట్టిన 'డ్రగ్స్పై దండయాత్ర' కార్యక్రమాల ద్వారా మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డ్రగ్స్ వినియోగదారులను గుర్తించి వారికి కౌన్సెలింగ్ అందిస్తూ సాధారణ జీవన విధానంలోకి తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు.సైబర్ నేరాల విషయంలోనూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లోన్ యాప్లు, ఉద్యోగాల పేరుతో వచ్చే నకిలీ యాప్లు, ఏపీకే (ఆ్యకె) ఫైళ్లు, అనుమానాస్పద లింకులు, టెలిగ్రామ్ ద్వారా వచ్చే సందేశాలను నమ్మవద్దని హెచ్చరించారు. అప్రమత్తతే సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయగలదని, సాంకేతికతను యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీసీపీలు తిరుమలేశ్వరరావు, కృష్ణ ప్రసన్న, జి. రామకృష్ణ, ఆయుష్ హాస్పిటల్స్ చీఫ్ ఆఫ్ అనస్థీషియా డా. వై. రమేష్బాబు, ప్రొఫెసర్ డా. ఎం.సి. దాస్, చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ అధ్యక్షుడు బాల వెంకట్ రవికుమార్, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫిజియోథెరపీ విద్యలో నాణ్యతా ప్రమాణాల పెంపునకు సవరించిన పాఠ్యాంశం

- **జాతీయ మార్గదర్శకాలకు అనుగుణంగా ఏకరీతిగా అమలు చేయాలి**
- **డా. ఎన్టీఆర్ యూహెచ్ఎస్**
- **విశ్వ విద్యాలయ ఉపకులపతి డా. పి. చంద్రశేఖర్**



**విజయవాడ,ఆగస్టు,04,(మనం న్యూస్)**: ఫిజియోథెరపీ విద్యలో నాణ్యతా ప్రమాణాలను మరింత పెంపొందించడంతో పాటు, విద్యార్థులకు ఆధునిక వైద్య అవసరాలకు అనుగుణమైన విద్యను అందించడమే లక్ష్యంగా నేషనల్ కమిషన్ ఫర్ అలైడ్ అండ్ హెల్త్కేర్ ప్రొఫెషన్స్ (ఎన్.సి.ఎ.హెచ్.పి), న్యూఢిల్లీ రూపొందించిన సవరించిన బ్యాచిలర్ ఆఫ్ ఫిజియోథెరపీ పాఠ్యాంశాన్ని రాష్ట్రంలోని అన్ని అనుబంధ కళాశాలల్లో సమర్థవంతంగా అమలు చేయాలని డా. ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ (డా. ఎన్టీఆర్ యూహెచ్ఎస్) సూచించింది.సవరించిన బ్యాచిలర్ ఆఫ్ ఫిజియోథెరపీ పాఠ్యాంశంపై మంగళవారం విజయవాడలోని డా. ఎన్టీఆర్ యూహెచ్ఎస్లో ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయ ఉపకులపతి డా. పి. చంద్రశేఖర్, రిజిస్ట్రార్ డా. టి. సాయి సుధీర్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపకులపతి డా. పి. చంద్రశేఖర్ మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా రూపొందించిన సవరించిన పాఠ్యాంశాన్ని అన్ని అనుబంధ ఫిజియోథెరపీ కళాశాలల్లో ఏకరీతిగా అమలు చేయడం ద్వారా విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచవచ్చన్నారు. విద్యార్థులకు ప్రస్తుత వైద్య రంగ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు, ప్రాక్టికల్ పరిజ్ఞానం అందేలా పాఠ్యాంశాన్ని అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో బ్యాచిలర్ ఆఫ్ ఫిజియోథెరపీ (బిపిటి) కోర్సును ప్రారంభించేందుకు విశ్వవిద్యాలయం తరపున ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఉపకులపతి తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఈ కోర్సు అందుబాటులోకి రావడం ద్వారా ఫిజియోథెరపీ విద్య మరింత విస్తరించడంతో పాటు విద్యార్థులకు మెరుగైన అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు డీఎంఈ (అకాడెమిక్) డా. వి. రాధికా రెడ్డి, డా. ఎన్టీఆర్ యూహెచ్ఎస్ పరీక్షల నియంత్రణాధికారి డా. చి. శ్రీకాంత్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ అలైడ్ అండ్ హెల్త్కేర్ ప్రొఫెషన్స్ కౌన్సిల్ చైర్మన్ యలమంచిలి వెంకటేశ్వరరావు, కార్యదర్శి భీమ సుమిళ, పరిశోధన అభివృద్ధి డైరెక్టర్ డా. ఎం. లక్ష్మీ సూర్యప్రభ, ప్రచురణల డైరెక్టర్ డా. కె. సుధ, జాయింట్ రిజిస్ట్రార్ (అకాడెమిక్) కె. నీలిమతో పాటు రాష్ట్రంలోని సుమారు 70 అనుబంధ ఫిజియోథెరపీ కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ర్యాగింగ్, సైబర్ నేరాలపై పోలీసుల అవగాహన



విజయవాడ, సెంట్రల్ ఆగస్టు 4( మనం న్యూస్): యాంటీ ర్యాగింగ్, సైబర్ నేరాల నివారణ, డ్రగ్ అబ్యూస్, రోడ్డు భద్రతపై ఎన్టీఆర్ జిల్లా పోలీసులు మైలవరం ఎల్బీఆర్ సీఈ కళాశాలలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు.పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖరబాబు మార్గదర్శకత్వంలో జరిగిన కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ కె.జి.వి. సరిత, రూరల్ డీసీపీ లక్ష్మీనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.డీసీపీ సరిత మాట్లాడుతూ డిజిటల్ పుత్రిప్పు ప్రతి విద్యార్థికి అవగాహన ఉండాలని, సోషల్ మీడియాలో వ్యక్తిగత వివరాలు, బ్యాంకు సమాచారం, ఓటీపీ, యూపీఐ పిన్ వంటి గోప్య సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని సూచించారు. అనుమానాస్పద లింకులు, క్యూ ఆర్ కోడ్లు, ఏపీకే ఫైళ్లకు దూరంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో 112, సైబర్ మోసాలకు 1930, డ్రగ్స్కు సంబంధించిన సమాచారానికి 1972 ఈగల్ హెల్ప్లైన్లను వినియోగించాలని తెలిపారు.డీసీపీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ర్యాగింగ్ తీవ్రమైన నేరమని, దీనికి పాల్పడితే భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)తో పాటు యాంటీ ర్యాగింగ్ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సైబర్ మోసాలు, ఇన్వెస్ట్మెంట్, పార్ట్టైమ్ జాబ్, లోన్ యాప్, డిజిటల్ అరెస్ట్, టెలిగ్రామ్ టాస్క్ వంటి మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్కు పూర్తిగా దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.ఇన్చార్జి ఏసీపీ రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ హెల్మెట్, సీటుబెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని, మైనర్లు వాహనాలు నడపరాదని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. రాహ్వీర్ పథకం, పీఎం రాహత్ క్యాష్లెస్ చికిత్స పథకాల వివరాలను వివరించారు .కార్యక్రమంలో పోలీసులు, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు ర్యాగింగ్, సైబర్ నేరాలు, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.

# సౌదీలో చిక్కుకున్న యువకుడికి. ఎమ్మెల్యే సుజన చౌదరి చొరవతో ఊరట



విజయవాడ, పశ్చిమ ఆగస్టు 4 (మనం న్యూస్)ః సౌదీ అరేబియాలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న భవానీపురానికి చెందిన యువకుడు శీలం సురేష్రెడ్డిని స్వదేశానికి రప్పించడంలో విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రత్యేక చొరవ చూపారు. భవానీపురానికి చెందిన సురేష్రెడ్డి పది నెలల క్రితం ఉపాధి కోసం సౌదీకి వెళ్లి ఏసీ టెక్నీషియన్గా పనిచేస్తున్నాడు. అయితే గత నాలుగు నెలలుగా కాంట్రాక్టర్ జీతాలు చెల్లించకపోవడంతో పాటు ఆహారం, వసతి వంటి కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా వేధించాడని, స్వదేశానికి రాకుండా అడ్డుకుంటున్నాడని కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు.దీంతో కుటుంబ సభ్యులు ఈ విషయాన్ని ఎమ్మెల్యే సుజనా చౌదరి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి భారత రాయబార కార్యాలయ అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వారి చొరవతో సురేష్రెడ్డి సురక్షితంగా స్వదేశానికి చేరుకున్నాడు. స్వదేశానికి వచ్చిన అనంతరం మంగళవారం భవానీపురంలోని ఎన్డీఏ కార్యాలయానికి చేరుకున్న సురేష్రెడ్డి, తనకు సహకరించిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి సోషల్ మీడియా వేదికగా కృతజ్ఞతలు తెలిపారు.

# క్రీడా మౌలిక సదుపాయాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సాధించాలి

**▸▸ విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



విజయవాడ,అగస్టు, 04,(మనం న్యూస్)ఃక్రీడా మౌలిక సదుపాయాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సాధించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. మంగళవారం ఉదయం తన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా బందర్ రోడ్డులోని దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియాన్ని సందర్శించి వివిధ సౌకర్యాలను పరిశీలించారు. స్టేడియంలోని జిమ్, ఇండోర్ క్రీడా విభాగాలు, బ్యాడ్మింటన్ కోర్టులు, స్కేటింగ్ రింక్, వాష్రూమ్లు తదితర సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, స్టేడియానికి వచ్చే క్రీడాకారులు, యువతకు అత్యుత్తమ సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిమ్లోని పరికరాలను ఎప్పటికప్పుడు నిర్వహణలో ఉంచి వినియోగానికి అనువుగా ఉండేలా చూడాలని సూచించారు. బ్యాడ్మింటన్ కోర్టులు, స్కేటింగ్ రింక్ను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పరిశుభ్రంగా, సురక్షితంగా నిర్వహించాలని, వాష్రూమ్లలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. స్టేడియం పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, క్రీడాకారులు మరియు సందర్శకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని కమిషనర్ సూచించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ పి సత్యకుమారి, పర్యవేక్షణ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్) కె. దుష్యంత్, ఎస్టేట్ ఆఫీసర్ ఎ.శ్రీధర్, రీజినల్ ఫైర్ ఆఫీసర్ సిహెచ్. రత్నబాబు, ఎస్ ఎఫ్ ఓ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# దుర్గమ్మను దర్శించుకున్న హోంమంత్రి అనిత



విజయవాడ, ఇంద్రకీలాద్రి ఆగస్టు 4 (మనం న్యూస్)ః ఆంధ్రప్రదేశ్ హోంశాఖ మంత్రి వి. అనిత మంగళవారం సాయంత్రం కుటుంబ సభ్యులతో కలిసి ఇంద్రకీలాద్రిపై శ్రీ కనక దుర్గమ్మను దర్శించుకున్నారు.ఆలయానికి చేరుకున్న మంత్రికి అర్చకులు, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం అందించారు. అనంతరం ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, సభ్యులు అవ్వారు శ్రీనివాసరావు, పి. రాఘవరాజు, ఎస్. సరిత, ప్రత్యేక ఆహ్వానితుడు వెలగపూడి శంకరబాబు కలిసి మంత్రికి అమ్మవారి చిత్రపటం, తీర్థప్రసాదాలను అందజేశారు.

# మండలి ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం

**▸▸ విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



విజయవాడ,ఆగస్టు, 04,(మనం న్యూస్)ః మండలి వెంకటకృష్ణారావు ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం అని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. మంగళవారం ఉదయం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద మాజీ మంత్రి, ప్రముఖ ప్రజానాయకుడు, తెలుగు భాషా-సంస్కృతి పరిరక్షకుడు మండలి వెంకటకృష్ణారావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, మండలి వెంకటకృష్ణారావు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జీవితాంతం పనిచేసిన దూరదృష్టి గల నాయకుడని కొనియాడారు. విద్యా వికాసం, గ్రామీణాభివృద్ధి, సామాజిక సంక్షేమం, తెలుగు భాషా మరియు సంస్క ృతి పరిరక్షణకు ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. పరిపాలనలో విలువలు, ప్రజల పట్ల అంకితభావం, నిస్వార్థ సేవ ఆయన జీవితానికి ప్రతీకలని పేర్కొన్నారు.ల

# రాజగోపాలచారి మార్కెట్ స్థలానికి రెండు వారాల్లో సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలి



**▸▸ విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**

విజయవాడ,ఆగస్టు, 04,(మనం న్యూస్)ః రాజగోపాలచారి మార్కెట్ స్థలానికి రెండు వారాల్లో సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. మంగళవారం ఉదయం తన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా గాంధీనగర్, గొల్లపూడి బైపాస్, హెచ్.బి. కాలనీ ప్రాంతాలను సందర్శించి వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా గాంధీనగర్లో ఇటీవల కూల్చివేసిన రాజగోపాలచారి మార్కెట్ స్థలాన్ని పరిశీలించి, ఆ స్థలం ప్రజలకు ఉపయోగపడేలా ఉండటంతో పాటు నగరపాలక సంస్థకు స్థిరమైన ఆదాయం సమకూర్చే విధంగా సమగ్ర ప్రాజెక్టు ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రతిపాదిత ప్రాజెక్టుకు సంబంధించిన డిజైన్, అంచనాలు, కార్యాచరణతో కూడిన నివేదికను రెండు వారాల్లోగా సమర్పించాలని సూచించారు. అలాగే, ప్రస్తుతం అక్కడ ఉన్న శిథిలాలను పూర్తిగా తొలగించి, స్థలాన్ని ఫెన్సింగ్ ఏర్పాటు చేసి రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తదుపరి గొల్లపూడి బైపాస్ రోడ్డులో నిర్మాణంలో ఉన్న డ్రైన్ బాక్స్ కల్వర్టు పనులను పరిశీలించి, పనులను వేగవంతం చేసి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం హెచ్.బి. కాలనీలోని అన్నా క్యాంటీన్ను సందర్శించి అక్కడ అందిస్తున్న సేవలను పరిశీలించారు. క్యాంటీన్లో పారిశుధ్య నిర్వహణ, సమయపాలన, ఆహార నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రతిరోజూ ప్రజల అభిప్రాయాలను సేకరించి, వారి సూచనలకు అనుగుణంగా సేవల్లో అవసరమైన మార్పులు చేయాలని అధికారులను ఆదేశించారు. క్యాంటీన్ నిర్వహణపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించి, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ పర్యటనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డి. హరీష్, సిబ్బంది పాల్గొన్నారు.



# కోటేశ్వరరావును అభినందించిన కమిషనర్



విజయవాడ,ఆగస్టు,04,(మనం న్యూస్)ః విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం ఉదయం తన ఛాంబర్లో అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన వార్డ్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సెక్రటరీ ఉప్పాల కోటేశ్వరరావును ఘనంగా అభినందించారు. కృష్ణలంకలోని పద్మావతి ఘాట్ వద్ద గల సచివాలయం లో వార్డ్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న ఉప్పాల కోటేశ్వరరావు ఆగస్టు 1, 2 తేదీల్లో హైదరాబాద్లోని లక్ష్మీ గార్డెన్స్, చంపాపేటలో నిర్వహించిన 2వ ఇంటర్నేషనల్ మార్షల్ ఆరట్స్ ఛాంపియన్షిప్లో పాల్గొన్నారు. ఆగస్టు 2న జరిగిన పోటీల్లో కాటా విభాగంలో స్వర్ణ పతకం, కుమిటే విభాగంలో స్వర్ణ పతకం సాధించడంతో పాటు, మొత్తం ఛాంపియన్షిప్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఛాంపియన్షిప్ కప్ ను సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ, విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ విశేష ప్రతిభ కనబరచడం అభినందనీయమని అన్నారు. అంతర్జాతీయ వేదికపై విజయవాడ నగరపాలక సంస్థకు గుర్తింపు తీసుకురావడం గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ, అభినందనలు తెలిపారు.

# మండలి సేవలు చిరస్మరణీయం

**నరహరిశెట్టి**



**విజయవాడ, సెంట్రల్ ఆగస్టు 4 (మనం న్యూస్):** ప్రముఖ గాంధేయవాది, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత స్వర్గీయ మండలి వెంకటకృష్ణారావు 101వ జయంతి వేడుకలను విజయవాడ నగర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఆంధ్రరత్న భవన్లో ఘనంగా నిర్వహించారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహారావు నేతృత్వంలో మండలి వెంకటకృష్ణారావు చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరహరిశెట్టి నరసింహారావు మాట్లాడుతూ ప్రపంచ తెలుగు మహాసభల రూపశిల్పిగా మండలి వెంకటకృష్ణారావు విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. జీవితాంతం కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి అంకితభావంతో పనిచేశారని, ఎంపీగా, మంత్రిగా ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. దివిసీమ ఉప్పెన సమయంలో బాధితులకు అండగా నిలిచి ఆదర్శ నాయకుడిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. తెలుగుజాతి ఉన్నంతకాలం ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజల హృదయాల్లో మండలి వెంకటకృష్ణారావు చిరస్థాయిగా నిలిచిపోతారని చెప్పారు. కార్యక్రమంలో ఏపీసీసీ నాయకులు వి. గురునాథం, మీసాల రాజేశ్వరరావు, సీనియర్ నాయకుడు అన్సారీతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా 20 పారిశ్రామిక నోడ్లకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

**ఎంపీ చిన్ని**

**న్యూఢిల్లీ, ఆగస్టు 4 (మనం న్యూస్):** జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి కార్యక్రమం కింద దేశవ్యాప్తంగా 20 పారిశ్రామిక నోడ్లను కేంద్ర ప్రభుత్వం ఆమోదించినట్లు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద తెలిపారు. గత ఐదేళ్లలో ఆమోదించిన ప్రాజెక్టుల వివరాలను పార్లమెంట్లో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అడిగిన ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి ప్రత్యేక ప్రయోజన వాహనాల (యస్పివి) ద్వారా పారిశ్రామిక టౌన్షిప్ల అభివృద్ధి చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాలు పారిశ్రామిక నోడ్లను గుర్తించడం, మాస్టర్ ప్లాన్లు, పర్యావరణ అనుమతులు, వివరణాత్మక ప్రాజెక్టు నివేదికలు సిద్ధం చేసిన అనంతరం కేంద్రం ఆమోదం ఇస్తుందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వాలు భూమిని సమకూర్చగా, కేంద్ర ప్రభుత్వం ఈక్విటీ లేదా రుణ రూపంలో ఆర్థిక సహకారం అందిస్తోందన్నారు. తఎన్ఐసిడిపి కింద ఇప్పటివరకు మొత్తం 20 పారిశ్రామిక నోడ్లు ఆమోదం పొందగా, వాటిలో గత ఐదేళ్లలో 12 ప్రాజెక్టులకు అనుమతి లభించినట్లు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుల అభివృద్ధి కోసం పరిశ్రమల ప్రోత్సాహక, అంతర్గత వాణిజ్య విభాగం ద్వారా కు రూ.16,172.95 కోట్లు విడుదల చేయగా, ప్రాజెక్టు ఎస్పీవీలకు అదనంగా రూ.14,569.97 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఇప్పటివరకు నాలుగు పారిశ్రామిక టౌన్షిప్లు పూర్తయ్యాయని, మిగిలిన ప్రాజెక్టులు 36 నుంచి 48 నెలల్లో పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. అంతర్గత మౌలిక సదుపాయాలైన రహదారులు, నీటి సరఫరా, మురుగునీటి పారుదల, విద్యుత్ పంపిణీ




పనులను ఎస్పీవీలు అమలు చేస్తున్నాయని, బాహ్య అనుసంధాన పనులను పీఎం గతి శక్తి జాతీయ మాస్టర్ ప్లాన్తో అనుసంధానించి పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు.ప్రాజెక్టుల అమలు వేగవంతం చేయడానికి, సకాలంలో పూర్తి చేసేందుకు ప్రగతి మరియు పీఎంజీ పోర్టల్ల ద్వారా నిరంతర పర్యవేక్షణ నిర్వహిస్తున్నట్లు కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద తన సమాధానంలో వెల్లడించారు.

# వ్యవసాయ విద్యలో సంస్కరణలు..



**ఏపీకి రూ.56.11 కోట్ల**

## కేంద్ర సాయం ఎంపీ కేశనేని చిన్ని

**విజయవాడ తూర్పు ఆగస్టు 4 (మనం న్యూస్):** దేశంలోని వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో విద్యా సంస్కరణలు, పరిశ్రమల భాగస్వామ్యం, నైపుణ్యాభివృద్ధి, కేంద్ర నిధులపై విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) లోక్సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి భగీరథ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. జాతీయ విద్యా విధానం (గ్రాఉ్క-2020)కు అనుగుణంగా వ్యవసాయ విద్యను ఆధునీకరిస్తున్నట్లు మంత్రి తెలిపారు .దేశంలోని వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, పరిశ్రమల మధ్య ఇప్పటికే 1,902 అవగాహన ఒప్పందాలు (ఎంఓయూలు) అమల్లో ఉన్నాయని, వీటి ద్వారా విద్యార్థులకు ఇంటర్న్షిప్లు, పరిశోధన అవకాశాలు, పరిశ్రమల్లో ప్రత్యక్ష అనుభవం లభిస్తున్నాయని వివరించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాల రూపకల్పన, సంయుక్త పరిశోధనలు, అధ్యాపకుల పరస్పర మార్పిడి కార్యక్రమాలు కూడా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్లోని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, డాక్టర్ వైఎస్సార్ హార్టికల్చర్ విశ్వవిద్యాలయం, శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయం, ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ విశ్వవిద్యాలయం కేంద్ర గుర్తింపు పొందిన వ్యవసాయ విద్యా సంస్థల జాబితాలో ఉన్నాయని వెల్లడించారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలోని వ్యవసాయ విద్యా సంస్థల మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆధునిక ప్రయోగశాలలు, డిజిటల్ లెర్నింగ్ వేదికల ఏర్పాటు, విద్యా నాణ్యత పెంపు కోసం కేంద్ర ప్రభుత్వం రూ.56.11 కోట్లు విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు. ఇదే కాలంలో దేశవ్యాప్తంగా వ్యవసాయ విశ్వవిద్యాలయాల అభివృద్ధికి రూ.1,679.13 కోట్లు కేటాయించినట్లు చెప్పారు.ఈ చర్యలతో విద్యార్థుల్లో నైపుణ్యాలు, ఉపాధి అవకాశాలు, పరిశోధన సామర్థ్యం మరింత మెరుగుపడుతున్నాయని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్కు తెలియజేసింది.

# ఆషాఢ సారెలతో ఇంద్రకీలాద్రికిపోటెత్తిన మహిళా భక్తులు



**విజయవాడ ఇంద్రకీలాద్రి, ఆగస్టు 4:( మనం న్యూస్)** ఆషాఢ సారె ఉత్సవాల సందర్భంగా ఇంద్రకీలాద్రిలోని శ్రీ కనకదుర్గమ్మ ఆలయానికి మహిళా భక్తుల రద్దీ మంగళవారం విశేషంగా పెరిగింది. అమ్మవారిని ఇంటి ఇలవేల్పుగా, ఆడపడుచుగా భావిస్తూ పసుపు, కుంకుమ, గాజులు, చీరలు, సారెలతో పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు.ఆషాఢ సారె ఉత్సవాల 21వ రోజైన మంగళవారం సాయంత్రం 5 గంటల వరకు 39 సారె బృందాలు ఆలయానికి చేరుకోగా, ఆయా బృందాల ద్వారా మొత్తం 16,921 మంది భక్తులు అమ్మవారికి సారె సమర్పించారు. సారె బృందాలకు ఆలయ అధికారులు ఉచిత దర్శనం, ఆశీర్వచనం ఏర్పాటు చేశారు. ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో వి.కె. శీనా నాయక్ సారె బృందాలతో కలిసి శ్రీ కనకదుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

# శ్రీకాకుళం జిల్లా మైనింగ్లో అక్రమాలు – గరీబ్ గైడ్ ఆరోపణలు



**గాంధీనగర్ ఆగస్టు 4 మనం న్యూస్:** శ్రీకాకుళం జిల్లాలోని అన్ని మైనింగ్ కంపెనీలకు ఒకే రకమైన నిబంధనలు వర్తించడం లేదని గరీబ్ గైడ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు జి.భార్గవి ఆరోపించారు. జాతీయ హరిత ట్రిబ్యునల్ ఉత్తర్వుల కంటే నేర చరిత్ర ఉన్న వారు ఇచ్చే బ్లాక్మెయిలింగ్ కంప్లైంట్లకే జిల్లా మైనింగ్ అధికారులు ప్రాధాన్యత ఇచ్చి జేబులు నింపుకుంటున్నారని స్థానిక మైనింగ్ కంపెనీలు తమ దృష్టికి తీసుకొచ్చాయని ఆమె మీడియాకు తెలిపారు. డెడ్ రెంట్, ఇడ్కా వంటి బకాయిల వివరాలు అడిగి చెల్లించేందుకు దరఖాస్తు చేసినా మైనింగ్ అధికారులు సమాధానం ఇవ్వకుండా గడువు దాటిస్తున్నారని, ఆ తర్వాత ఆకస్మిక తనిఖీలు పేరుతో నోటీసులు లేకుండా బ్లాక్మెయిల్ చేస్తున్నారని కంపెనీలు ఆరోపిస్తున్నాయన్నారు. కొందరు రాజకీయ నాయకులు తమ కంపెనీలకు పోటీ లేకుండా ఉండేందుకు నేర చరిత్ర గల వ్యక్తులను ప్రోత్సహిస్తూ ఇలాంటి ఫిర్యాదులకు పాల్పడుతున్నారని స్థానికులు చెబుతున్నారని భార్గవి పేర్కొన్నారు. 'మేక్ ఇన్ ఇండియా'ను ప్రోత్సహిస్తున్నట్లే స్థానిక మైనింగ్ కంపెనీలను ప్రోత్సహించాల్సింది పోయి, రాజకీయ నాయకులు, అధికారులు ఇలా బ్లాక్మెయిల్ చేస్తే జిల్లాలో పరిశ్రమలు నడపడం సాధ్యం కాదని మైనింగ్ కంపెనీలు వాపోతున్నాయన్నారు. ఈ అంశంపై త్వరలో నిజనిర్ధారణ కమిటీని జిల్లాకు పంపి, నివేదిక వచ్చిన తర్వాత ఇఆఐ విచారణ కోరుతూ ౹ఐఔ దాఖలు చేస్తామని జి.భార్గవి తెలిపారు.

# అమ్మవారికి బంగారు హారం విరాళం



**విజయవాడ, ఇంద్రకీలాద్రి ఆగస్టు 4( మనం న్యూస్):** కర్నూలు జిల్లా రామచంద్రారెడ్డి నగర్కు చెందిన వెంకటేశ్వరరావు -రాజేశ్వరి దంపతులు శ్రీ అమ్మవారికి సుమారు రూ.3.88 లక్షల విలువైన బంగారు హారాన్ని భక్తిశ్రద్ధలతో విరాళంగా సమర్పించారు. ఆలయ పర్యవేక్షకులు, అర్చకుల సమక్షంలో దంపతులు హారాన్ని అందజేశారు. అనంతరం ఆలయ అధికారులు దాతలకు అధికారిక రసీదు అందించి, శ్రీ అమ్మవారి దర్శనం, ఆశీర్వచనం కల్పించి ప్రసాదాలను అందజేశారు.



# తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం చైర్మన్గా చుంచు రమేష్

**14 మందితో ఆలయ ట్రస్ట్**

## బోర్డు నియామక ఉత్తర్వులు

**పెనుగంచిప్రోలు ఆగస్టు 4 మనం న్యూస్ :** ప్రఖ్యాత పుణ్యక్షేత్రం పెనుగంచిప్రోలు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం చైర్మన్ గా చుంచు రమేష్ బాబుతో సహా 14 మందితో నూతన కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. దేవస్థానం పాలకమండలి చైర్మన్ గా చుంచు రమేష్ బాబు, సభ్యులుగా పాకాల పాటి అనసూయ, పి జోష్ణ ప్రియాంక , గుగ్గులోతు రమేష్, గజ్జి పెద్ద ఆంజనేయులు, ఓర్సు సూరమ్మ, కర్నాటి కవిత, తన్నీరు గోపీనాథ్, కల్లూరి శ్రీవాణి, సరి పినేని అప్పారావు, కాకులపాటి విజయలక్ష్మి, ఎస్ వెంకటేశ్వరరావు, కోల్లి పాక హైమావతి, ఎక్స్ అఫీషియో సభ్యులుగా మర్రిబోయిన తిరుపతిరావు లను నియమిస్తూ ఉత్తర్వులు వెలుపడ్డాయి.



# లీ ఫౌండేషన్ మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ



### గర్భిణులు,బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

### గర్భిణీలకు పౌష్టిక ఆహార కీట్లు పంపిణీ చేసిన లీ ఫౌండేషన్ ప్రతినిధులు

### మహిళలు ఆరోగ్యవంతమైన జీవన శైలిని అలవర్చుకోవాలి

### లీ ఫౌండేషన్ ట్రస్టీ ఆళ్ళ లీలారాణి











విశాఖపట్నం,ఆగష్టు,04,(మనం న్యూస్): గర్భిణులు, బాలింతలు ఆరోగ్యవంతమైన జీవన విధానాలను అలవర్చుకోవాలని ,పౌష్టిక ఆహారం తీసుకోవడం ద్వారా మహిళలు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని లీ పౌండేషన్ ట్రస్టీ ఆళ్ళ లీలారాణి తెలిపారు.వరల్ బ్రెస్ట్ ఫీడింగ్ వీక్ (ఆగస్టు 1-7) ను పురస్కరించుకుని, లీ ఫౌండేషన్ మరియు రోటరీ క్లబ్ విశాఖపట్నం సంయుక్త ఆధ్వర్యంలో కంచరపాలెంలోని ఊరవి జంక్షన్ వద్ద రక్తహీనత (అనీమియా) పై అవగాహన మరియు తల్లిపాలు ఇవ్వడం యొక్క ప్రాముఖ్యతపై కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా న్యూట్రిషనిస్ట్ మరియు జీఎన్ఎమ్ లు గర్భిణులు మరియు బాలింతలకు పోషకాహార లోపం నివారణ, సరైన పోషకాహారం మరియు తల్లిపాలు పట్టే విధానాల విశిష్టతను వివరించారు. అనంతరం సుమారు25 మందికి పైగా గర్భిణులు మరియు బాలింతలకు పోషకాహార కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లీ ఫౌండేషన్ ట్రస్టీ అల్లా లీలారాణి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు పౌష్టిక ఆహారం తప్పనిసరిగా తీసుకోవాలని,లీ పౌండేషన్ ద్వారా మహిళలకు రక్తహీనత పై అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. పౌష్టిక ఆహారం కిట్లు అందజేస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో క్యాంప్ కోఆర్డినేటర్లు జయలక్ష్మి, సరోజిని, న్యూట్రిషనిస్ట్ మాధురి, జీఎన్ఎమ్ భాగ్యలత, లీ ఫౌండేషన్ బృందం, అలాగే రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ వంశీ మోహన్, సెక్రటరీ ఎస్.ఎస్. నాగరాజు, రోటేరియన్ సత్యనారాయణ, డాక్టర్ గీతా శ్రీకాంత్, అనిల్ మరియు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.








# విద్య... వసతి.. వికాసంలో
# దాతలు భాగస్వాములు కావాలి

**జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పిలుపు**

**పేద విద్యార్థుల మెరుగైన భవిష్యత్తుకు కలెక్టర్ వినూత్న ప్రయత్నం అభినందనీయం**

**ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కాకర్ల సురేష్, వెంకట కృష్ణారెడ్డి**





**నెల్లూరు, ఆగస్టు,4,(మనం ప్రతినిధి):** ప్రభుత్వ హాస్టళ్లలో చదువుకుంటున్న నిరుపేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం జిల్లాలో వినూత్నంగా చేపట్టిన విద్య.. వసతి.. వికాసం కార్యక్రమంలో జిల్లాలోని ప్రముఖ పారిశ్రామికవేత్తలు, స్వచ్ఛంద సంస్థలు, దాతలు కూడా తమ భాగస్వామ్యాన్ని పంచుకోవచ్చని, విద్యార్థులకు అవసరమైన వసతులు, సామాగ్రిని హాస్టళ్లకు సమకూర్చేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. దాతలు అందించిన సామాగ్రి, పరికరాలపై వారి పేరును చిరస్థాయిగా నిలిచేలా పొందుపరుస్తామని చెప్పారు.మంగళవారం ఉదయం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో విద్యా.. వసతి.. వికాసం కార్యక్రమాన్ని కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ





కార్యక్రమానికి ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కాకర్ల సురేష్, వెంకట కృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈ కార్యక్రమం ఉద్దేశాన్ని జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి వెంకటలక్ష్మి క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 155 ఎస్సీ, ఎస్టీ, బీసీ, గిరిజన, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించేందుకు రెండు నెలల ముందు నుంచే విద్యా.. వసతి.. వికాసం కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు కసరత్తు చేపట్టినట్లు వివరించారు. జిల్లాలోని సీఎస్ఆర్ నిధులు, దాతల సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కమర్షియల్ టాక్స్, ఎక్సైజ్, మైనింగ్, పరిశ్రమల శాఖల అధికారులు తమ పరిధిలోని సంస్థలకు, ప్రముఖ వ్యక్తులకు ఈ కార్యక్రమం ఉద్దేశాన్ని వివరించి, వారిని ఇందులో భాగస్వామ్యం చేయాలని కోరారు. పేద బిడ్డలకు మంచి చేసే ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు తమ వంతు తోడ్పాటు అందించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పేద విద్యార్థుల హాస్టళ్ళ అభివృద్ధికి సహకారం అందించాలనుకునే దాతలు dbcweo.nlr.18gmail.com, cponlryahoo.co.in ఈమెయిల్స్ ను సంప్రదించాలని కోరారు.సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మంత్రి నారా లోకేష్ చొరవతో విద్యారంగంలో పలు సంస్కరణలు అమలవుతున్నాయని, అదే స్ఫూర్తితో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల హాస్టళ్ల అభివృద్ధికి 'విద్య.. వసతి.. వికాసం' కార్యక్రమాన్ని ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఈ గొప్ప కార్యక్రమానికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి కలెక్టర్ నిర్ణయాన్ని ప్రత్యేకంగా స్వాగతించారు. ఈ పథకం ద్వారా హాస్టళ్ల రూపురేఖలతో పాటు పేద విద్యార్థులకు మంచి వసతి సౌకర్యాలు లభిస్తాయని చెప్పారు. ఈ పథకంలో హాస్టళ్ల కాంపౌండ్ వాల్స్, హాస్టల్ ప్రాంగణాల్లో కాంక్రీట్ ఫ్లోరింగ్, సీసీ కెమెరాలు వంటి ఏర్పాట్లపై కూడా దృష్టి సారించాలని సూచించారు.ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ మాట్లాడుతూ కలెక్టర్ వినూత్న నిర్ణయం సర్వత్రా అభినందనీయమని కొనియాడారు. ఉదయగిరి నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లు, గండిపాళెం గురుకుల పాఠశాలలో మెరుగైన వసతులు లభిస్తాయని సంతోషం వ్యక్తం చేశారు. మరోసారి ఉదయగిరి నియోజకవర్గంలోని హాస్టళ్లలో మౌలిక వసతులను పూర్తిస్థాయిలో కల్పించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో విజయ్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ కేశవర్ధన్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ అధికారి వెంకటలక్ష్మి, ఎస్సీ వెల్ఫేర్ అధికారి శోభారాణి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సుజాత, సంక్షేమ హాస్టళ్ల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



